緣月[illegible]

ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకటితము. ౧౬.

శ్రీరస్తు.

ఆర్యభాషావిభాగము.

శ్రీమాన్ - మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారిచే
రచియింపఁబడినది.

CHECKED-75

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రికనుండి పునర్ముద్రితము.

చెన్నపురము:
మాక్లై - బ్రిటిష్ మోడెల్ ముద్రాక్షరశాలలో ముద్రింపఁబడి
ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ బ్రకటింపఁబడినది.

౧౯౨౪.

వెల, ౮ అణాలు.

శ్రీరస్తు.

ఆర్యభాషావిభాగము.

CHECKED

1. భాషోత్పత్తి.

భాష యనఁగా మనుష్యులు తమమనస్సులో నుండెడునభిప్రాయముల నొకరితో నొకరు తెలుపుటకు సాధన మని సంగ్రహముగాను విస్తృతముగాను నిర్వచింపవచ్చును. ఇంతకంటె విపులముగాను ధారాళముగాను జెప్పవలసి వచ్చినచో నేరీతిగా నైన నభిప్రాయరూప మయి పరులు గ్రహించునట్లు చేయు నది యంతయు భాష యని చెప్పఁదగును. అందు కుదాహరణముగా ననే కాబ్దశతములక్రిందట నాకాలపుమనుష్యులు నిర్మించిన దేవాలయములు దుర్గములు సౌధములు మొదలగువాని యందుఁ జూడఁబడు శిల్పనైపుణి యప్పటి వారి లోకోత్తర మగు మేధాసంపదను, నుత్సాహమును, నోపికను, గర్మశ్రద్ధను వేయినోళ్ల మనకుఁ దెలుపుచున్నది. కాని యిట్టిదానిని శాస్త్రరీతిగాఁ బ్రతి పాదింపవలసివచ్చినచో భాష యని మనము వ్యవహరించుటకుఁ జెల్లదు. అట్లయినచో మూకులు మొదలగువారు తమయభిప్రాయముల నొరులకుఁ దెలియఁ జేయుట కొనర్చుహస్తశిరఃకంపాదిసంజ్ఞలకుఁ గూడ భాష యనుపేరు వర్తింప వలసివచ్చును. కావున మనుష్యులు తెలివితో నొకప్రయోజనము నుద్దేశించి దానినిఁ బరులకుఁ దెలియఁజేయుటకుఁ దగిన వాగ్రూపసాధనమునకే భాష యనుపేరుఁ బెట్టవలెను.

ఇదిగాక యొకరియభిప్రాయముల నింకొకరికిఁ దెలియఁజేయుట కితర సాధనము లనేకము లున్నవి. అవి యెవ్వి యనిన; హస్తసంజ్ఞ, శిరఃకంపము, బొమ్మలు వ్రాయుట మొదలగునవి. ఇవి యన్నియుఁ గంటిచే గ్రహింపఁబడును గాని వాక్సంజ్ఞ కున్నంత వైశద్యము వీనికి లేదు. మూకు లొనర్చుసంజ్ఞలవలన వారియభిప్రాయము లంతగాఁ బరులకు స్పష్టము గానేరవు. లిఖితచిహ్నములు మొట్టమొదట మనోవృత్తులఁ దెలియఁజేయుటయందు స్వతంత్ర మగుసాధనము లయినను జాగ్రత్పరిణామమందు భాష కంగమయి భాషతో సంబద్ధము లగును. పూర్వోక్తములగు నెవ్వియును వాక్సంజ్ఞకు సాటి రావు. ఇది యన్నిటికంటె నమోఘ మయినది. ఆవశ్యకమయినది. కావున దీనికే భాష యనుపే రిడఁదగి

1924

యున్నది. భాషయనఁగా పికశుకశారికాదిధ్వనులవలె నవ్యక్తముగా నుండక
వ్యక్తోచ్చారణ గలకకారాదివర్ణములతోఁ గూడిన పదసంఘాతరూప మయి
స్వాభిప్రాయముల నొరులకుఁ దెలియఁజేయుటకు సాధన మయినది. భాషా
రూప మగునిట్టిసాధన మేదో యొకరీతిగాఁ బ్రతిమనుష్యసంఘమునకుఁ గలదు.
నాగరకులు మొదలుకొని మూర్ఖు లగు పార్వతీయులవఱకు మనుష్యు లందఱు
నేదో యొకభాష మాటలాడుదురు. వారిమనస్సులో నుండెడు నాశయములఁ
బరులకుఁ దెలియఁజేయఁగలరు. కావున భాషయనునది మనుష్యునికి సహజ
మయినదిగాను నీశ్వరదత్త మగువరముగాను మాఱ్పుఁ జెందని హక్కుగాను
గానవచ్చుచున్నది. భాషపైఁ బూర్ణస్వామ్యము భగవత్సృష్టిలో నొకమను
ష్యునికే గాని యితరజంతువులకు లేదు. గుంపులుగా జీవించెడు నితరజంతు
వులుఁ గూడ తనయక్కఱలను దమయభిప్రాయములను బైకిఁ దెలుపుటకుఁ
జాలినంతశక్తి గలవియై యున్నవని చెప్పఁగలము. ఎట్లనఁ, గోపముతో
నున్నపుడొకరీతిస్వరము, తనపోషకు నెదుటఁ జూచి యానందముఁ బొందునపు
డింకొకరీతిస్వరము గలిగి యుండెడు కుక్కయఱపులలో భిన్నమయిన యభి
ప్రాయములు గానవచ్చుచున్నవి. అట్లే పెంపుడుకోడి తా నుల్లాసముగా
మేయుచున్నపు డొకవిధముగాను, నాకాశముపైఁ దిరుగుచున్న డేగ గ్రద్ద
మొదలగుపక్షులు తనతో మేయుచుండెడి పిల్లలపైఁ బడునని తోఁచినపుడు
భయోద్రేకమును సూచించుట కింకొకమాదిరిగాను బరులవలన నేదైన నపా
యము కలుగు నని తోఁచినసమయమందు జాగ్రత్తతో నుండుఁడని తనపిల్ల
లకుఁ దెలుపుటకు మఱియొకభంగిగాను నఱచును. ఇట్టిజంతువులు చేయుధ్వనులు
మనుష్యులభాషకంటె నెంతమాత్రము తక్కువ కావు. ఈమృగధ్వనులు నానా
విధము లయి యవ్యక్తధ్వనులుగా నుండుటవలన వీనికి భాషయనుపేరు
న్యాయముగా వర్తింపదు. మనుష్యుని కున్నశక్తు లన్నిటిలో భాష మిక్కిలి యా
శ్చర్యకర మయినది. మృగధ్వనులకంటె నత్యంతభిన్న మగునీమనుష్యభాష
కూడ నానావిధభేదభిన్నమయి కానవచ్చుచున్నది. అది ప్రత్యేకభాషలయొక్క
సమూహము. ఈప్రత్యేకభాషలు మిక్కిలి విజాతీయము లయియున్నవి. ఒక
భాష మాటలాడు మనుష్యులలోనే వారువారు నివసించు దేశముల భేదమును
బట్టియు వారియలవాటును బట్టియు వారియాచారములఁ బట్టియు నొకరు
వాడుకచేయు పదము లింకొకరికిఁ దెలియకుండ నున్నపుడు విజాతీయభాషలకు
భేదముండుట యాశ్చర్యమా? ఇందున కుదాహరణముగా నీదిగువ నొకసంగతి.

నుడివెన. విశాఖపట్టణము, గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, ఉత్తరార్కాడు మొదలగుజిల్లాలలో నుండువా రందఱుఁ దెలుఁగే మాటాడుదు రన్నయంశము మన మెఱిఁగినదే. అయిన నొకజిల్లావారు వ్యవహరించెడు కొన్ని పదము లింకొకజిల్లావారికిఁ దెలియవు చూడుఁడీ. ఎట్లన; గోదావరీజిల్లాలో వాడుకచేయఁబడు మాగాణి (పంటనేల) కమతము (సేరీ) గండి (తెగినగట్టు) పుంత (గోర్జ) కాఁడి (పూఁజు) బత్తె (గేదె) మొదలగుమాటలు విశాఖపట్టణమండలనివాసులకుఁ దెలియవు. నెల్లూరువైపు వాడుకలో నున్న ముంత (3½ సేరులు) కయ్య (వరిమడి) నుస్క (తవుడు) గనిమ (గట్టు) కంగు (ఉగ్గు) బొంద (అరఁటిమోఁట) పచారు (కిరాణాదినుసులు) చల్లడము (వెదచల్లుట) తలారి (ఊరకావలి) మొదలగు పదములు తక్కినజిల్లాలవారి వాడుకలో లేవు. ఇట్లొకదేశమం దుండి యొకభాషనే మాటాడువారిలోనే ప్రదేశభేదమును బట్టి యొకరిమాట యింకొకరికిఁ దెలియకుండ నున్నపు డయిరోపా మొదలగు మహాభూఖండముల దేశములలో నివసించువారిభాషలు పరస్పర మవిజ్ఞాతము లయియుండుననుట యొకవింత కాదు. ఇట్లు భాషలు ప్రత్యంశమందు నొకదానితో మఱియొకటి భేదించి యున్నను దగినంత శ్రమచేసి విమర్శింపవలసిన రీతిగా విమర్శించినయెడల నొకభాషతో మఱియొకభాష కున్న సాదృశ్యము సాజాత్యము మనకు సులభముగాఁ దెలియును. ఒకప్పు డాపాతముగాఁ జూచినను మఱికొన్నిభాషల కున్నసాదృశ్యము స్పష్టముగాఁ దెలియును. ఈభాషలన్నియు నాయాయి యభిప్రాయములఁ దెలుపుశబ్దజాలమందు భేదము గలిగి యుండుట యేగాక రచనయందు సంబంధమందు భాషాభాగములయందు నమితభేదముగలవియై యున్నవి. నౌకాశాస్త్రము (Nautical Science) రసాయనశాస్త్రము, (Chemistry) వృక్షశాస్త్రము (Botany) భూగర్భశాస్త్రము (Geology.) మొదలగు శాస్త్రములలోఁ బ్రయోగింపఁబడిన యాంగ్లేయభాషా పారిభాషిక పదములకు సరియయినపదములు మనసంస్కృతభాషలో లేవు. అట్లే మన శ్రౌతతంత్రముతో సంబంధించిన పదముల యర్థము గలశబ్దములు పాశ్చాత్యభాషలలోఁ గానరావు. అంత దూరము చననేల? ఆంగ్లేయభాషా వాక్యము నొకదాని నాంధ్రభాషకు మార్చునపుడు గాని యాంధ్రభాషావాక్యము నాంగ్లేయభాషచే ననువదించునపుడు గాని యనుభవముగల యుపాధ్యాయులై యున్నవారే కష్టపడుదురు. ఈభాషా వైవిధ్యము భాషావ్యాహర్తల బుద్ధిసామర్థ్యభేదములఁ బట్టి కలిగినది కాదు. ప్రజ్ఞావిశేషము గలమనుష్యులందఱు

వారివారిచాతుర్యముకొలఁది నొకభాషనే మాటాడుచుండుట మనము చూచుచున్నారము. భిన్నభిన్నసంఘములలోఁ జేరినబంధువు లగువారు సైత మొకరి భాష మఱియొకరికిఁ దెలియక పోవుటచేఁ బరస్పర సంభాషణమున కవకాశము లేనివారై యుందురు. భాషల కిట్టిభేదమును గలిగించు ముఖ్యకారణముల నిఁక ముందు విపులముగా నుపన్యసించెదము.

శబ్దశాస్త్రమును గృషిచేయువారు ముఖ్యముగాఁ జర్చింపవలసిన యంశము లివి. ౧. భాషలకుఁ గలపరస్పరసాదృశ్యమును బరస్పరభేదమును బుట్టించిన కారణము లెవ్వి? ౨. భాష మనోవృత్తులతో నెట్లు సంబంధించినది? ౩. ఈసంబంధ మెట్లు కలిగినది? ౪. కడచిపోయినకాలమందు భాష లోకమునుండి యుత్సన్నము కాకుండ నెద్ది దానిని నిలువఁ బెట్టినది? ౫. భాష మనుష్యుల కెట్లలవడినది? ౬. మనుష్యజాతులచరిత్ర మెట్లు పెరిఁగినది? ఈయంశము లన్నింటిని భాషాశాస్త్రమే మనకుఁ దెలియఁజేయును. ఈభాషాశాస్త్రతత్త్వమును బూర్వు లెవ్వరు బాగుగ విమర్శించి యుండలేదు. ఇదియు రసాయనశాస్త్రము వృక్షశాస్త్రము మొదలగు వానివలె నూతనముగాఁ బ్రవృత్తమయి పందొమ్మిదవశతకమందు వెలువడినది. ఇది కొలఁదికాలముక్రిందటఁ పైకి వచ్చినను బ్రకృతమం దీజ్ఞానశాఖలో విమర్శకు లగుబుద్ధిమంతు లుత్సాహముతో విమర్శించుచుఁ దమవిమర్శఫలము లగుక్రొత్తవిశేషములను లోకమునఁ బ్రకాశింపఁజేయుచున్నారు.

భాష మనుష్యులచే నేర్చుకొనఁబడినది గాని పూర్వులు సంపాదించిన సొత్తువలె వంశపరంపరాప్రాప్త మయినది కాదు.

మనకు భాష యెట్లు వచ్చినది,. మాటలాడుప్రతిమనుష్యుఁడు భాష వచ్చినవాఁ డెట్లయ్యెను? ఈప్రశ్నకు సమాధానమందు భాషాశాస్త్రతత్త్వమంతయు నిమిడియున్నది. నేర్చుకొనఁగా మనకు భాష వచ్చిన దనుప్రత్యుత్తర మీప్రశ్నకుఁ జెప్పఁజాలనివా రెవ్వ రుండ రని నానమ్మకము. మన మేకుటుంబములోఁ బుట్టితిమో యాకుటుంబజనముచే మనకు శైశవమందు భాష నేర్పఁబడును. అఱవము గాని, తెలుఁగు గాని, యాంగ్లభాష గాని, యింక మఱి యే భాష గాని మాటలాడువారియిండ్లలోఁ బుట్టిన పిల్లలు చిన్నప్పుడు తమపెద్దవాండ్రు అమ్మ, అన్న, తాత, మామ యను నర్థమిచ్చు నాయాయిభాషాశబ్దములను బునరుక్తముగాఁ బలుకుచు వ్రేళ్లతో వారిని జూపించుచు నేర్పుటచే నాయాయిభాషాశబ్దములఁ గాలక్రమమున గ్రహించి నాలుగయిదుసంవత్సర

ముల ప్రాయము వచ్చునప్పటికిఁ బిల్ల లాయాయిభాషల నొకరీతిగా మాట లాడఁగలవా రగుదురు. ఈవిధమునఁ బెద్దవాండ్రు చిన్నతనమందు శిశువులకు మాటలను నేర్పకపోయినయెడల వారు తప్పక మూఁగవాండ్రగుదురు. పూర్వకాలమం దమెరికాదేశపు శాస్త్రజ్ఞుఁ డొకఁడు పిల్లలకు మాట లెట్లు వచ్చునో శోధన చేయఁగోరి పేదవానిశిశువు నొకనిని సొమ్మిచ్చి పుచ్చుకొని యొకయింటిలో నుంచి నిశ్శబ్దముగాఁ బోయి యాపిల్లవానికి సర్వవిధసంరక్షణలుఁ జేయుచుఁ బెంచుచుండుఁ డని తనభృత్యుల కాజ్ఞాపించె నఁట. వారును దమప్రభు వాజ్ఞాపించినటులు కాలిచప్పుడుకూడఁ గాకుండ మౌనముతోఁ బోయి యాకుఱ్ఱనికిఁ జేయవలసినపను లన్నియుఁ జేయుచు రాఁగా వాఁ డేడెనిమిది సంవత్సరముల వయస్సు గలవాఁ డగునప్పటి కేడమూక (Deaf-mute) యయ్యె నని వార్తాపత్రికలలోఁ జదివియున్నారము. కావునఁ బిల్లలు చిన్నతనమునుండి పెద్దవాండ్రుచ్చరించు మాటలను విని పట్టుకొని నేర్చుకొందు రనుసంశయము నిర్వివాదము. కాబట్టి భాష మనుష్యులచే నేర్చుకొనఁబడునది. భాష మనుష్యజాతికి స్వభావసిద్ధ మయిన దనియు, శరీరవర్ణము, శరీరదార్ఢ్యము, మనోగుణములు మొదలగువానివలె మనుష్యులకు వంశపరంపరాప్రాప్య మనియుఁ గొందఱు చెప్పుదురు గాని యాపక్షము శబ్దశాస్త్రజ్ఞులచే నిరసింపఁ బడుచున్నది.

పిల్లలు చిన్నతనమం దొకభాషను మాటాడ సామర్థ్యము గలవా రెట్లగుదురో యాక్రమము నిటుపైని విచారింతము. మాటలు వచ్చుటకు ముందుదశలో ననఁగా, నేడెనిమిదిమాసములయీడునఁ బిల్లలు మొదట నేర్చుకొనునది యెద్ది యనఁగాఁ దనచుట్టు నుండెడువస్తువులను మనుష్యులను జూచి గుఱుతుపట్టుట, మనుష్యులలో మనుష్యులకు వస్తువులలో వస్తువులకుఁ గల తారతమ్యముఁ గనిపెట్టుట. ఇట్లు కొంతకాలము జరిగినతరువాత "యిది తల్లి, యిది దాది, వీఁడు తండ్రి, వీఁ డన్న" యని మనుష్యులను బ్రత్యేకముగా నానవాలుపట్టి వారుచేయు పనులను గనిపెట్టుచుండును. ఇట్టియూహాపోహము చున్నసమయమునందే శబ్దముల నుచ్చరించుటకు సాధనము లగువాగుత్పాదకావయవములు (Vocal organs) నుపయోగించుటకుఁ బ్రయత్నించును. ఇట్లు కొన్నాళ్లు ప్రయత్నింపఁగాఁ గొంత తనసహజశక్తివలనను, మఱికొంత తన చుట్టుపట్టుల నుండుమనుష్యుల మాటల ననుకరించుటవలనను క్రమక్రమముగాఁ బిల్లఁడు మాటాడ శక్తిగలవాఁ డగును. అయిదాఱుమాసములవయస్సు వచ్చునఱకుఁ బిల్లఁడు తనచేతులను గాళ్లను నూరక యాడించుచుండును. తరు

వాతఁ గొన్నాళ్లకవి పని కుపయోగించు నన్జ్ఞానము గలవాఁడై యాచేతులతో వస్తువులఁ బట్టుకొనుటకుఁ బ్రారంభించును. శబ్దోచ్చారణసాధనములగునోటిలోని యవయవముల నుపయోగించుశక్తి వస్తుగ్రహణశక్తికంటెఁ గొంత విలంబముగాఁ గలుగును. మఱి కొంతకాలము గడవఁగా శిశువు చెవికి వినఁబడువానిని గంటికిఁ గనఁబడువాని ననుకరించును. మనము "అమ్మ, అక్క, అన్న" యనిచెప్పఁగాఁ బిల్లఁ డాశబ్దముల ననుకరించును. పిల్లలకు మొదట మాటలాడుశక్తి కలుగుచున్నప్పుడు కంఠ్యములు తరువాత నోష్ఠ్యములు సులభముగా నుచ్చారణకు వచ్చును. క్రమముగాఁ దక్కినయక్షరములు* పలుకఁబడును. ఇదివఱకుఁ బిల్లఁ డెఱిఁగియున్న వస్తువులను వానిపేళ్లతోఁ గలుపుట క్రమముగా నేర్చుకొనును. ఈవిషయమందే మనుష్యుని శక్త్యతిశయము చూడఁబడుచున్నది. వస్తువులను వానిపేళ్లతోఁ గలుపుట పిల్లలకు మొదట సులభమయినపని కాదు. ఈపేరీవస్తువున కని యు నీవస్తు వీపేరు కల దనియుఁ బిల్లలు శీఘ్రముగా గ్రహింపలేరు. పంచదారకు దానిని దినుటవలనఁ గలుగు నానందమునకు, నుపాధ్యాయునిబెత్తమునకు దానివలనఁ గలుగుదండనకుఁ గల సంబంధ మెట్లు నేర్చుకొనఁబడునో యట్లే వస్తువులకు వానిపేళ్లకుఁ గలసంబంధమును బిల్లలు నేర్చుకొనునట్లు ప్రతిక్షణము సుస్పష్టముగాఁ బెద్దలచే నేర్పఁబడుచుండవలెను. పేరులు పెట్టి యావస్తువులఁ జెప్ప నారంభించుటకుఁ బూర్వము చాలకాలమువఱకుఁ బ్రతిశిశువును పేరులచేతనే వస్తువుల నెఱుంగుటకారంభించును. పిమ్మట నసంపూర్ణముగాను, నస్పష్టోచ్చారణతోను దఱచుగాఁ దన్నెత్తుకొని యాడించుచుండెడివారికే తెలియునట్లు గాను దనకుఁ బరిచితమయిన పేరును మాటిమాటికిఁ బలుకుచుండును. ఆదశ దాఁటినతరువాత శబ్దముల యథావస్థితస్వరూపములను దెలిసికొనుటకుఁ బ్రయత్నించును. ప్రాయికముగాఁ బిల్లలు చిన్నతనమందు వస్తువులవ్యవహారనామముల సరిగా నెఱుంగనివారై వానిగుణములనుబట్టి కాని వానిపనులనుబట్టి కాని తమయిచ్చకొలఁది నావస్తువులకుఁ బేర్లిడుదురు. చెఱకుకట్టకుఁ దియ్యకట్ట యనియు పటాకీలకు డక్‌డక్ అనియు వ్యవహరించు కొందఱుచిన్నపిల్లల నేనెఱుఁగుదును. పైని వ్రాసినయన్నిసంగతులను సావధానముగా మనము కనిపెట్టినయెడలఁ బ్రతిశిశువునందు నివి కానవచ్చును. ఈవిధముగఁ బెద్దలచేఁ బిల్లలు శిక్షితులయి భాషనేర్చుకొందు రనునంశము పూర్వోక్తములయిన యుపపత్తులచే స్థాపింపఁబడినది.

శాస్త్రసంస్కారహీన మగునవస్థలో నందుప్రతిభాషయందుఁ దొలిని శబ్దములు, అవి తెలియఁజేయు పనులకు గుఱుతులుగా వాడుకలోనికి వచ్చినవి. ఇందు కుదాహరణముగా మనయార్యభాషనుండి కొన్నిశబ్దములఁ దీసికొందము. "మాసీ" అనుశబ్దమునకు చంద్రుఁడు, మాసము (నెల) కూడ నర్థము. ఈశబ్ద మదాదిధాతుగణములోనిది యగు "మామానే" అను ధాతువునుండి పుట్టినది. మామి, మాసి, మాతి ఇత్యాదులు దీనిరూపములు. కావున మాసీ శబ్దమునకుఁ గొలుచునది యని మొదటియర్థము. కొలతకు సాధనమయిన దానికి మాత్ర మనియుఁ గొలతకు మాన మనియుఁ బేరు. దీనికి గ్రీకు భాషలో metron అనియు నాంగ్లేయభాషలో metre అనియు వాడుదురు. నావికుఁడు వ్యవసాయదారుఁడు పూర్వకాలమం దీమాసీశబ్దమును అహస్సులను, రాత్రులను, పక్షములను, మాసములను, ఋతువులను, అయనములను, సంవత్సరములను గొల్చువాఁ డనునర్థమందు వ్యవహరించిరి గాని యిటీవలఁ బుట్టిన కవులు

ఉ. "హాలహలద్వయంబు కలశాంబుధిఁ బుట్టె వినీలపాండుర
జ్వాలలతోడ నం దొకవిషం బొకవేలుపు మ్రింగె నెందఱో
వేలుపు లోలిమై ననుభవించిన రెండవయీవిషంబు ని
ష్కాలముగాక యున్నయది ముద్దియపాంథులపాప మెట్టిదో."

(శృంగా. నై. ౨ ఆ. ౧౨౧ ప.)

అని వర్ణించినట్లు విరహిణీబాధకుఁ డని వాడుక చేయలేదు. ఆంధ్రభాషలో నున్న "నెల" యనుశబ్ద మఱవభాషలో "తింగళ్" అనుశబ్దము పూర్వోక్త మగుమాసీశబ్దమువలెనే చంద్రునికి మాసమునకుఁ గూడ వర్తించును. యజ్ఞశరద్వర్షాదిశబ్దములు కూడ నిట్టివియే.

మొదట నేకరూపముగా నున్నభాష పిదప ననేకావాన్తరభాషలుగా విభక్త మగుటకుఁ దగినకారణ మేమో యిటు పైని విమర్శించెదము. దీనికి ముఖ్య మయినకారణము స్వరవ్యత్యయము. (Sound change) ఇందువలనఁ గాలక్రమమున రెండుభాషలు పెరిఁగి పెరిఁగి నానావిధము లగుమార్పుల నొంది యొకనియభిప్రాయ మింకొకనికిఁ దెలియకుండ వికృతి నొందును. ఒక సంఘములో నున్నకొంతమంది యొక్క యుచ్చారణరీతియే యాసంఘమువారి భాష నంతను శుద్ధముగా మార్చివేయుటకు ముఖ్యకారణము. తఱచుగా సంభాషణములో నొకమనుష్యుని యుచ్చారణ మితరుని యుచ్చారణకంటెఁ

గొంతవిజాతీయముగా నుండక మానదని మన మెఱుఁగుదుము. అట్టివిషయ
ములో నొకసంఘమం దుండెడివారందఱ యుచ్చారణ మేకరీతిగా నుండు నని
మన మెట్లనుకొనఁగలము. ఇపుడు భాషాశాస్త్రచర్చకొఱకు సంఘ మనఁగా
నెట్టిదియో యిచట మనము నిర్వచింపఁ దగియున్నది. తెలిసికొనుటకు శక్యము
గానంత స్వల్పభేదములు గలయొకభాషను మాటాడుచుఁ దఱచుగా నొకరితో
నొకరు స్నేహముతోఁ గలసిమెలసి యుండుజనుల గుంపునకు సంఘ మని పేరు.
పెద్దది యగుజనసంఘమునందుఁ బ్రత్యేకముగాఁ జిన్నచిన్నగుంపు లేర్పడును.
సాంఘికభావము చిన్నదైనకొలఁది దానిలోఁ జేరినమనుష్యులు దృఢసంబం
ధముఁ బరస్పరమైత్రియుఁ గలవారై యుందురు. సంఘము విపులముగా నున్న
పుడు మనుష్యుల కన్యోన్యసంబంధము శిథిలముగా నుండక మానదు. ఎట్లన
నొకతాలూకాయందుఁ గాని యొకజిల్లాయందుఁ గాని యొకపెద్దపట్టనమందుఁ
గాని నివసించియుండు జనులు తదితరప్రదేశములయం దుండువారితో నేవిధ
మయిన సంబంధము లేనివా రయి యొకరియధికారమునకు మఱియొకరు
లోపడకుండ నుందురు. ఇట్టివా రందఱుఁ దాము నివసించియుండు ప్రదేశము
లనుబట్టియు వృత్తులనుబట్టియు నేకీభూతులయి పరస్పరమైత్రితో నుందురు.
ఇట్టివారు కేవల మొకభాషను మాటాడుసంఘముగా నేర్పడుదురు. కాని వీరి
యుచ్చారణములో భేదము కలుగుటయే గాక యొక్కమనుష్యుఁ డొక్కతీరున
నుచ్చరించుట కిష్టముగలవాఁడై యుండును. బుద్ధిపరిణామము శరీరనిర్మాణము
మొదలగునవి యట్టియుచ్చారణభేదములకు ముఖ్యహేతువులు. ఎట్లన; మంచి
సత్కృత్యశక్తి గలవాఁడు తాను మాటాడునపుడు శ్రద్ధవహించి తనకు శక్యమయి
నంత సౌష్ఠవముతో వర్ణముల నుచ్చరించుటకుఁ బ్రయత్నించును. మఱి కొం
దఱు తమకుఁ దోఁచినట్లు పలుకుదురు గాని ప్రత్యక్షరమునకు స్ఫుటత, వైశ
ద్యము, శ్రుతిసుఖము గలుగునట్లు పలుకరు. ఈ కాలమం దాంగ్లేయపాఠశా
లలోఁ బరీక్షలకు వ్యాసములను వ్రాయనభ్యసించు విద్యార్థులసంగతి య
టుండనిండు. కొంతసంస్కృతభాషాసంస్కారము గలవారు సైతము శుకము,
సుఖము, శీతము, సీమ, శక్తి, సక్తి, శేఖర, సేవ, శార, సార యీశబ్దములయం
దున్నసకారశవర్ణములకు; రథము, పథము, రిక్థము, అశ్వత్థామ, క్రోధము,
బోధ ఇత్యాదులయం దున్న థ ధ లకు; నష్టము, దృష్టి, నిష్ఠురము, శ్రేష్ఠుఁడు,
బలిష్ఠము, పుష్టి మొదలగువానియం దున్నటకారఠకారములకు నిసుమంతయిన
భేదము లేకుండఁ బలుకుటకు వ్రాయుటకుఁ గూడ నలవాటుపడి యున్నారు.

ఈసందర్భమందు మఱియొకటి చెప్పవలసియున్నది. వ్యాకరణశాస్త్రజ్ఞుఁ డగు నొకపండితుఁడు తననిర్యాణసమయమందుఁ గుమారుని దగ్గఱకుఁ బిలిచి యిట్లుపదేశించె నఁట.

"యద్యపి బహునాధీషే తథాపి పఠ పుత్ర వ్యాకరణమ్।
స్వగణ శ్శ్వగణో మాభూ త్సకలం శకలం సకృత్ శకృత్."

ఇందువలననే ప్రాతిశాఖ్యకర్తలు వేదపాఠకులు వేదమంత్రోచ్చారణమం దొనర్చు నుచ్చారణదోషము లిన్ని యున్న వని చెప్పి వానిని నిషేధించిరి.

"గ్రస్తం నిరస్త మవిలంబితం నిర్హత మంబూకృతం ధ్మాత మథోవికంపితం।
సందష్ట మేణీకృత మర్ధకం ద్రుతం వికీర్ణ మేతాస్స్వరదోషభావనాః"

౧. గ్రస్తం = జిహ్వామూలమందు వర్ణమునడ్డుట.
౨. నిరస్తం = నిష్ఠురధ్వని.
౩. ప్రగీతం = సామవలె దీర్ఘముగాఁ బలుకుట.
౪. క్ష్వీణ్ణం = వడఁకుచున్నవానివలెఁ బలుకుట.
౫. అవిలంబితం = ఇంకొకవర్ణముతోఁ గలియకుండుట.
౬. నిర్హతం = ధ్వని రూక్షముగా నుండుట.
౭. సందష్టం = వృద్ధినొందినదానివలెఁ బలుకుట.
౮. వికీర్ణం = ఇం కొకవర్ణముతోఁ గలిసి యుండుట.
౯. అంబూకృతం = లోపల గొణఁగినట్లు పలుకుట.
౧౦. అర్ధకం = దీర్ఘము నైనను హ్రస్వముగాఁ బలుకుట.
౧౧. ధ్మాతం = శ్వాసప్రాచుర్యముచే హ్రస్వమయినను దీర్ఘముగాఁ గనఁబడుట.
౧౨. ఏణీకృతం = ఇది యుకారమా లేక యోకారమా యని సందేహము పుట్టునట్లు పలుకుట.

ఇందుచేతనే పతంజలి మహాభాష్యమందు

"దుష్ట శ్శబ్ద స్స్వరతో వర్ణతో వా మిథ్యాప్రయుక్తో నతదర్థ మాహ
సవాగ్వజ్రో యజమానం హినస్తి యథేంద్రశత్రు స్స్వరతోపరాధాత్"

శబ్దము స్వరవ్యత్యాసముచేఁగాని వర్ణవ్యత్యాసముచేఁగాని తప్పుగా యజ్ఞాదికర్మలయందుఁ బ్రయోగింపఁబడినట్లయిన నది వక్తచే నుద్దేశింపఁబడిన యర్థమును దెలుపనిది యయి వాగ్రూప మగువజ్రాయుధ మగుచు యజమానుని హింసిం

చును. ఇంద్రశత్రుశబ్దము తప్పుస్వరముతో నుచ్చరింపఁబడినది యయి యజమానుని హింసించెను. ఇచట "ఇంద్రశత్రుః" అనుశబ్ద మాద్యోదాత్తస్వరముతో నుచ్చరింపఁబడినయెడల "నింద్రుని వధించువాఁడను గావలయు" నని తత్పురుషసమాసార్థమును జెప్పును. అట్లుగాక యీఋత్విక్కు, అంతోదాత్తస్వరముతో నుచ్చరించెను. అందువలననాశబ్దము తత్పురుషసమాసార్థము నిచ్చుటకు బదులుగా "నింద్రుఁడే వధించువాఁడు గాఁగలవాఁడను గావలయు" నని బహువ్రీహిసమాసార్థము నిచ్చెను.

లౌకికవైదికశబ్దానుశాసనకర్త యగుపాణిని తనకాలమునాఁటికే వర్ణాగమ వర్ణవిపర్యయ వర్ణనాశములచే వికృతి నొందిన పృషోదరాదిగణపఠితము లగు శబ్దముల నించుకంతయు సవరింపలేక "పృషోదరాదీని యథోపదిష్టమ్"(౬-౩-౧౦౯) "పృషోదరప్రకారాణి శిష్టై ర్యథోచ్చారితాని సాధూని స్యుః" పృషోదరాదిగణపఠితము లగుశబ్దములు వికృతులయినను సనాతనముగా శిష్టులచే నెట్లుచ్చరింపఁబడెనో యట్లే మనము వానిని గ్రహింపవలయు నని చెప్పెను.

ఇట్లు మనుష్యుల యుచ్చారణాసౌష్ఠవమువలనఁ బ్రతిభాషలోను శబ్దములకు వికారము కలుగక మానదు.

ఏకవిధ మయినయుచ్చారణము, నేకవిధ మయినమార్పును గలభాషలను విమర్శింపఁగా మనము పైని జెప్పినలక్షణములు గలసంఘ మనునది యొకటి యుండె ననియు దానిలోఁ జేరిన మనుష్యు లందఱు నొకరితో నొకరు స్నేహసంబంధము గలవారై యుండి రనియు స్పష్టముగాఁ జెప్పవచ్చును. ఇట్టిసంఘముయొక్క స్థితిగతులు కొన్నాళ్లకు దైవవశమున విపర్యాసముఁ బొంది సంఘములో నుండువారి స్నేహసంబంధము మునుపటివలె సాన్ద్రముగా నుండుట మాని విరళమయి క్రమముగా శైథిల్యము నొందఁగాఁ గాలక్రమమున నీపెద్ద సంఘము విభక్త మయినది యయి వేఱువేఱుగుంపు లగును. వీరికిఁ బూర్వమం దుండెడి సంబంధసాతత్యము తగ్గినకొలఁది మనుష్యులగుంపులకు భేదములు హెచ్చును. ఇట్లు మహాజనసంఘము దనలోఁదాను విభాగము నొంది ముక్కముక్కలు కాఁగా మొదట వీ రందఱుఁ గలిసి యున్నపుడు మాటలాడు భాషకూడ విభేదము నొంది కొంతకాలమున కవాంతరభాషలను బుట్టించుట కవకాశము గలిగించును. ఈవిధమునఁ బెద్దసంఘములు విభక్తములయి యనేకము లగుచిన్నసంఘములుగా నేర్పడినపు డవాంతరభాషోత్పత్తి మొదలిడెను.

ఇట్లు సంఘమును విడఁదీసి యవాంతరభాషలఁ బుట్టింపఁజాలిన భేదము నకు వీరిసంతతసహస్థితిభంగమునకుఁ గారణము లెవ్వియై యుండు నని మన మిఁక నాలోచింపవలెను.

లోకములో నుండుమనుష్యసమూహ మంతయు నీరీతిగా విభక్త మయి యుండు నని మన మూహింపవచ్చును.

౧. ఒకగృహమందు నివసించి యుండెడు నొకపెద్దకుటుంబము.

౨. అట్టియనేకకుటుంబములతోఁ గూడిన యొకగ్రామము.

౩. అనేకము లగు పెద్దగ్రామములతోను జిన్నగ్రామములతోను గూడిన యొకపరగణా.

౪. అనేకము లగుపరగణాలు, జిల్లాలు, పట్టనములు, పల్లెటూళ్లు మొదలగువానితోఁ గూడిన యొకపెద్దదేశము.

ఇట్టిదేశమందు హిందువు లనియు, మహమ్మదీయు లనియు, యూధు లనియు వ్యవహరింపఁబడు ననేకజాతులవారు నివసించియుందురు. ఇన్నితరగతులుగా నిన్నిప్రదేశములయందు నివసించియుండు నీజనసమూహములో నొక వర్గమును మఱియొకవర్గముతో వేఱుచేయుట కనేకలక్షణములు స్వభావములు కలవు. రుచులు, అలవాటులు, మనోధర్మములు, శరీరధర్మములు మొదలగునవి యొకకుటుంబములో నొకతలిదండ్రులకుఁ బుట్టినసోదరుల నైనను విభిన్నులనుగాఁ జేయును. వయస్సు స్త్రీపురుషవిభాగము గూడ నీభేదమునకుఁ గారణములు. రెండుప్రదేశములకు నడుమ నుండునరణ్యములు, పర్వతపంక్తులు, నదులు, సరస్సులు నాప్రదేశములలో నివసించుమనుష్యులను వేఱుచేయును. మతము, దేశముయొక్క శీతోష్ణస్థితి, పరిపాలకభేదము సంఘైక్యభంగమునకుఁ గారణములు. ఒకపెద్దపట్టనములో జీవించువా రైన నుద్యోగములచే జీవించువారికిని, కృషి, వాణిజ్యము, చిత్రలేఖనము, మఱికొన్నిచేతిపనులు మొదలగువానిచే బ్రతికెడివారికి నైకమత్య ముండదు. ఇట్లవాంతరభాషోత్పత్తికిఁ గారణ మయిన సంఘవిభాగమున కివియే ముఖ్యహేతువులు.

భాషలోఁ బుట్టుచున్న మార్పుల నడ్డుటకుఁ గాని యిదివఱకున్న ప్రాచీనపద్ధతులను మార్చుటకుఁ గాని మనుష్యునికి శక్యము కాదు. మనశరీర నాళములయందుఁ బ్రసరించు రక్తము నడ్డుటకు, మన కిపు డున్నపొడవుకంటె మఱికొంత హెచ్చుపొడవు సంపాదించుటకుఁ బ్రయత్నించుట యెట్టియున్మత్త ప్రవృత్తియో యట్లే యొకభాషను మార్చుటకుఁ గాని లేక భాషలోనికిఁ

స్తోత్రపద్ధతులను దీసికొనివచ్చుటకుఁ గాని ప్రయత్నించుట. భాషాపద్ధతులను బాగుగ నెఱింగి వానిని మన్నించుకవీశ్వరుఁడు శబ్దశాస్త్రవేత్తయు భాష కధిపతియు నగును.

పూర్వకాలమం దొకప్పుడు టిబెరియస్ (Tiberius) అనురోమకచక్రవర్తి యొక్క దాస్థానమందుఁ గూర్చుండి సదస్యులతో సంభాషించుచుండఁగా నవ శబ్దముఁ బ్రయోగించెను. మార్సిలస్ (Marcellus) అనువైయాకరణి వెంటనే చక్రవర్తి నాక్షేపించెను. క్యాపిటస్ (Capitus) అను మఱియొకపండితుఁడు "చక్రవర్తిని నీవి ట్లాక్షేపింపవచ్చునా? ఆయన ప్రయోగించినది మంచి ల్యాటిన్ (Latin) శబ్దమే. ఒకవేళఁ బ్రకృతమం దది యపశబ్దమయినను నికముం దదియే సుశబ్దమగు" నని పలికెను. అది విని మార్సిలస్ చక్రవర్తికిఁ గోపము వచ్చు నని కూడ లక్ష్యపెట్టక భాషాభిమానమే కలవాఁడై "క్యాపిటస్! నీ వసత్యవాదివి. రాజునొద్ద నిచ్చకము లాడెడువాఁడవు. ఇతఁడు చక్రవర్తి యయిన నితనికి మనుష్యులమీఁదనే యధికారము కలదు గాని భాషపై నధికారము లే" దనెను.

సిజిస్మండు అనుజర్మనీచక్రవర్తిని గుఱించి యిట్టిదే మఱియొకకథ చెప్పఁబడి యున్నది. ఆచక్రవర్తి యొకసమయమున ధర్మసభ కగ్రాసనాధిపతి యై యుండి ల్యాటిన్ భాషలో నుపన్యసించుచు Schism అను ల్యాటిన్ పదమును స్త్రీలింగముగాఁ బ్రయోగించెను. (Videte Patras ut er a dicatis schisman) "విద్వద్వరేణ్యులారా! ఈ ధర్మమును మనము తొలఁగఁ ద్రోయ వలయు" ననెను. అందు పై నొకసన్న్యాసి "అతఁడు దేశాధిపతి, యందు పై నీసభ కగ్రాసనాధిపతి యనికూడ సరకుగొనక 'Serenissime Rex schima est generis neutrius' ఓయి మహారాజా, నపుంసక మయిన schisma శబ్దమును దమరు స్త్రీలింగమందుఁ బ్రయోగించిరి. ఇది తప్పు" అనెను. అందుకుఁ జక్రవర్తి కోపముచేఁ గనులెఱ్ఱచేసి "అది స్త్రీలింగము కాదని నీకెవరు చెప్పిరి" యని పలికెను. Alexander Gallus అను సన్న్యాసి యొక్కఁ డనెనని సదస్యులలో నొకఁడు నుడివెను. దానిపైఁ జక్రవర్తి యుచ్చకంఠధ్వనితో "నేను జక్రవర్తినిగదా నామాట చెల్లదా? ఒక సన్న్యాసి చెప్పినది ప్రమాణమా?" యనెను. ఇంతచర్చ జరిగినను ఆ schisma శబ్దము నపుంసకముగానే యుండెను గాని స్త్రీలింగము కాలేదు. ప్రోటగోరస్ అను నొకగ్రీకుదేశపు పండితుఁడు గ్రీకుభాషలో లింగము విషయమయి కొన్ని నియమముల నేర్పఱిచి వాని నాకాలమందు లోకములోఁ బ్రవర్తింపఁ జేయఁ దలంచి హోమరు కవీశ్వరుని కావ్యములలోఁ

దప్పులఁ బట్టి నారంభించెను. కాని వానిప్రయత్నము కొనసాగ దయ్యెను. ఇపుడు మనము సంస్కృతభాషలోనున్న లింగనియమము నుల్లంఘించి భార్యార్థకములు స్త్రీలింగేతరములు నగు దారకలత్రశబ్దములను స్త్రీలింగములుగా మార్పఁ గలమా? ఉచ్చారణాసౌష్ఠవము వలన శబ్దరూపములు మాఱినట్లు శబ్దముల యర్థమందుఁగూడ మార్పు కలుగును. కాలక్రమమున నేభాషలోనయినఁ గొన్ని శబ్దములు వాడుకలోనుండి తొలఁగిపోఁగాఁ గ్రొత్తశబ్దములు వాని స్థాన మాక్రమించును. పరదేశపు రాజు లొకదేశమును జయించినపుడు జేతలభాషాశబ్దములు కొన్ని జితులభాషలోఁ గలియక మానవు. హోరాక్రమేళకాది శబ్దములు గ్రీకు భాషలోనుండి మనపూర్వులచే సంస్కృతములోనికిఁ దేఁబడినవి. గ్రీకుల లిపియను నర్థమిచ్చు యవనానీశబ్దము, వారి కిష్టవస్తువులగు యవనేష్ట (తగరము) యవనప్రియ (మిరియాలు) మొదలగు శబ్దము లంతకుమునుపు లేనివి నూతనముగాఁ గల్పింపఁబడెను. నిష్క దీనార శబ్దము లిట్టివియే (loan words). మనప్రాచీనార్యులు పైదేశములనుండి వచ్చి యీభరతఖండము నాక్రమించి నపు డాదిమనివాసులభాషనుండి వీరిభాషలో గల్లచపేట, మల్ల, గోణీ, గండ, తోరణాది శబ్దములు కలిసిన వని విమర్శకులగు పాశ్చాత్యశబ్దశాస్త్రజ్ఞుల వచనప్రామాణ్యమువలనఁ దెలియ వచ్చుచున్నది.

కాలక్రమమునఁ గొన్నిశబ్దములు వాడుకనుండి యంతరించిపోవుట, మఱికొన్ని శబ్దముల కర్థమందు వ్యత్యయము కలుగుట జరుగు నని లోఁగడఁ జెప్పియున్నాను. ఇపు డాయంశమును ఋజువుచేయుటకుఁ ఋగ్వేదభాషనుండి కొన్నిశబ్దముల నెత్తి యిచటఁ జూపించుచున్నాను.

౧. మోకీ = రాత్రి.	౫. క్రివిః = నుయ్యి.
౨. బుందః = బాణము.	౬. క్షుంపం = కుక్కగొడుగు (Mush-room)
౩. బేకురా = వాక్కు.	౭. ఖజః = కవ్వము.
౪. అగ్రుః = నది.	౮. ప్రయః = జలము.

ఈశబ్దములు ఋగ్వేదములోఁ దప్ప లౌకికసంస్కృతములో నెచ్చటను బ్రయుక్తము లయి కానరావు.

ఈదిగువ వ్రాయఁబడిన శబ్దములు పూర్వము ఋగ్వేదభాషలో నేయర్థమందు వాడుక చేయఁబడినవో యాయర్థము మాఱి యిపుడు లౌకికసంస్కృతభాషలో (Secular language) మఱియొక యర్థమందు వాడుక చేయఁబడుచున్నవి.

శబ్దము.	ప్రాచీనార్థము.	నవీనార్థము.
౧ ఊధః	రాత్రి	ఆవుపొదుగు.
౨ రజః	లోకము	ధూళి.
౩. ఉపలః	మేఘము	రాయి.
౪. మహీ	వాక్కు	భూమి.
౫. సదనం	నీరు	ఇల్లు.
౬. శచీ	కర్మ	ఇంద్రాణి.
౭. గర్తః	ఇల్లు	గొయ్యి.
౮. అభీశుః	బాహువు	కాంతి.
౯. ఇందుః	యజ్ఞము	చంద్రుడు.
౧౦. అధ్వా	అంతరిక్షము	మార్గము.

ఇట్టిశబ్దము లనేకము లున్నవి. గ్రంథవిస్తరభీతిచే మచ్చునకుఁ గొన్నింటిఁ గనఁబర్చితిని.

కాళిదాసాదిమహాకవుల కాలమువఱకు సంస్కృతభాషలో జాతీయము (idiom) చక్కఁగా రక్షింపఁబడినది. అర్వాచీను లగుకవులు వ్రాసిన గ్రంథములలో జాతీయ మువేక్షింపఁబడినది. ప్రాచీనకవుల కావ్యములలో వరివస్యా, ఉపచితి, ఉపస్థాన, అర్హణ, పూజ ఇత్యాదిశబ్దములకు; చింత, శోక, దుఃఖ మొదలగుశబ్దములకు; ఆలోకన, వీక్షణ, దర్శన, నిధ్యాన, నిర్వర్ణన ఇత్యాదులకుఁ గొంతయర్థభేదముతోఁ బ్రయోగములు కానవచ్చుచున్నవి. పదునాలుగవ శతాబ్దము మొదలుకొని కవు లీశబ్దములను బర్యాయపదములుగా వాడుక చేసిరి. శుద్ధ మయిన సంస్కృతపదములు పామరజనవ్యవహారముచే స్వార్థభ్రంశితము లయి యన్యార్థమందు వాడుక చేయఁబడుచున్నవి.

౧. తటస్థుఁ డనునర్థము గలయుదాసీనశబ్దము రోషమందును,
౨. సమూహవాచి యగునికరశబ్దము సారమందును,
౩. ఔషధార్థక మగుభేషజశబ్దము దంభమందును,
౪. లోపల ననునర్థ మిచ్చు నభ్యంతరశబ్ద మాటంకమందును,
౫. చెలియలికట్ట, హద్దు ననునర్థముగల మర్యాదాశబ్దము గౌరవమందును,
౬. స్వీయుఁ డనునర్థము గలనిజశబ్దము సత్యమందును,
౭. నమ్మక మని యర్థమిచ్చు విశ్వాసశబ్దము కృతజ్ఞతాపరముగాను వాడుకచేయఁబడుచున్నవి.

ఆధునికగ్రంథకర్త లీశబ్దముల నిట్టియర్థములయందుఁ బ్రహాతముగా వాడుక చేయుచున్నారు.

మొట్టమొదట నొకమహాసంఘముగా నేర్పడి యొకచోటఁ జిరకాల మేకభాషావ్యాహర్తలయి యేకవిధాచారపరాయణు లయి కలిసి యున్నమనుష్యసమూహము కాలక్రమమున నజ్ఞాతకారణములచే భిన్నసంఘీభావులయి పరస్పరము విడిపోయి చిన్నచిన్నగుంపులుగా విభక్త మగుటచే నవాంతరభాష లుత్పన్నములయిన వని శబ్దశాస్త్రజ్ఞులు (Philologists) నరజాతిబోధకశాస్త్రవేత్తలు (Ethnologists) నూహించుచున్నా రని లోఁగడఁ జెప్పియున్నాఁడను. ఇందుకు మనయార్యులవృత్తాంతమే తగిన యుదాహరణముగా గ్రహింపవచ్చును,

---

2. ఆర్యు లనఁగా నెవ్వరు?

ఆర్యశబ్దము పారిభాషికపదము. దీని కర్య యని కూడ రూపాంతరము గలదు. దీనికి ఛందోఽవస్థానభాషలో (Zend Avesta) ఐర్య (Airya) అని రూపము. లౌకికసంస్కృతభాషలో నీశబ్దమునకుఁ బూజ్యుఁ డని శిష్టుఁ డని యర్థము. పూర్వకాలమం దీశబ్దము మనుష్యులలో నొకజాతివారికిఁ బేరై యుండెను. మనుస్మృతికాలమువఱకు భరతఖండములోఁ గొంతభాగమున కార్యావర్త మని (ఆర్యులు వర్తించుప్రదేశము) పేరు.

"ఆసముద్రాత్తు వై పూర్వా దాసముద్రాత్తు పశ్చిమాత్।
తయో రేవాంతరం గిర్యో రార్యావర్తం విదుర్బుధాః॥
(మను॥ 2అ-22 శ్లో.)

వేదవిహితకర్మలయందు, శ్రద్ధ, భక్తి, విశ్వాసము గలవా రార్యు లనియు నిందుకు విపరీతు లయి యార్యులకు శత్రువు లగువారు దస్యువులనియు దాసు లనియు ఋగ్వేదములో ననేకస్థలములయందుఁ జెప్పఁబడియున్నది.

విజానీ హ్యార్యాన్ యేచ దస్యవో బర్హిష్మతే రంధయాశాస దవ్రతాన్।
శాకీభవ యజమానస్య చోదితా విశ్వేత్తా తేసధమాదేషు చాకన॥
I—51-8.

టీక॥ ఓయింద్రుఁడా! ఎవ రార్యులో, ఎవరు వారికి శత్రువులగు దస్యువులో వారిని దెలిసికొనుము. కర్మశూన్యు లయిన యాదస్యువులను యజమా

మనివశము నొందింపుము. దుష్టులను శాసించువాఁడవు శక్తియుక్తుఁడవు నగు నీవు యజమానునికిఁ బ్రేరకుఁడవు కమ్ము. నీ వొనర్చిన కర్మముల నన్నింటిని యజ్ఞములయందు స్తుతించుటకుఁ గోరుచున్నాను.

అయమేమి విచాకశద్విచిన్వన్ దాసమార్యం।
పిబామి పాకసుత్వనోఽభిధీర మచాకశం విశ్వస్మా దింద్ర ఉత్తరః॥
10—86-19.

టీక॥ యజమానులను జూచుచు దాసుని నార్యుని వేఱుచేయుచు నేను యజ్ఞముకడకుఁ బోవుచున్నాను. హవిస్సులను వండువాఁడు సోమమును బిండు వాఁడు నగుయజమానుని సోమమును ద్రాగుచున్నాను. బుద్ధిమంతుఁ డగు యజమానుని జూచుచున్నాను. ఇంద్రుఁడ నైన నే నందఱికంటె గొప్ప వాఁడను.

దేవత లార్యుని రక్షించెద రనియు వానిశత్రువు లగుదస్యువులను నశిం పఁజేయుదు రనియుఁ గొన్ని ఋక్కులలో నున్నది.

అహమత్కంకవయే శిశ్నథం హథైరహం కుత్సమావమాభి రూతిభిః।
అహంశుష్ణస్య శ్నథితావధర్యమం నయోరరఆర్యం నామదస్యవే॥
X—49-3.

టీక॥ సుఖము కొఱకు శాచ్ఛాదించుశత్రుపుత్రుని యాయుధములచేఁ గొట్టితిని. ఇట్టి రక్షణలచేఁ గుత్సుఁడను ఋషిని రక్షించితిని. శుష్ణుఁడను రాక్షసునిఁ జంపితిని. ఆర్యుఁడను పూజ్యనామమును దస్యువున కియ్యలేదు.

సజాతూభర్మా శ్రద్ధధాన ఓజః పురోవిభింద న్నచర ద్విదాసీః।
విద్వాన్వజ్రిన్ దస్యవే హేతిమస్యార్యం సహోవర్ధయా ద్యుమ్నమింద్ర॥
I—103-3.

టీక॥ ఇంద్రుఁడు దస్యుసంబంధమైన పురములను ఛేదించుచుఁ దిరిగెను. వజ్రముగలవాఁడు విద్వాంసుఁడునగు నోయింద్రుఁడా! స్తుతిఁజేయువాని శత్రువునికొఱ కాయుధమును విసరుము. ఆర్యుని బలమును యశస్సును వృద్ధినొందింపుము.

ఆర్యు లనునొకజాతివా రున్నట్లు వారు దేవతోపాసకు లయి యున్నట్లు వారిశత్రువు లగువారు దస్యువు లని వ్యవహరింపఁబడినట్లు పై నుదహరింపఁ బడిన ఋగ్వేదమంత్రములచే స్పష్ట మగుచున్నది.

కొందఱు నిఘంటుకర్త లీ యార్యశబ్దము "ఋ గతౌ" అను ధాతువు నుండి, మఱికొందఱు, అర్చ్ ధాతువునుండి, పుట్టిన దని చెప్పిరి. "అర్య స్స్వామివైశ్యయోః" (3-1-103) అని పాణిని చెప్పిన "అర్యశబ్దము" యీ యార్యశబ్దము పర్యాయపదము లయియున్నట్లు వేదమంత్రములవలననే కానవచ్చుచున్నది. వాజసనేయసంహిత (20-17) లో "యచ్ఛూద్రే యదర్యే యదేన శ్చకృమవయమ్" అని యున్నది. దాసునికి విరుద్ధ మగు నార్యపత్నీత్యాది సమాసములు కనఁబడుటచే ఋగ్వేదమందుఁగూడ నర్యశబ్ద మార్యుఁడను నర్థమందుఁ బ్రయోగింపఁబడినది. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను నాలుగువర్ణము లేర్పడిన తరువాత నీ యర్యశబ్దము ద్విజసామాన్యమును జెప్పుటయేకాక ప్రత్యేకముగా వైశ్యులకుఁగూడఁ బేరయ్యెను. లాట్యాయన శ్రౌతసూత్రమం దొకానొక శ్రౌతకర్మను విధించి "ఇది యర్యుఁ డాచరింపవలసినకర్మ; అర్యుఁడు దొరకనియెడ నార్యుఁడైనఁ జేయవచ్చు" నని యున్నది. "అర్యాభావే యఃకశ్చనార్యో వర్ణః" దీని వ్యాఖ్యానము—"యది వైశ్యో నలభ్యతే యః కశ్చనార్యో వర్ణస్స్యాత్ బ్రాహ్మణోవా క్షత్రియోవా".

3. ఈ యార్యులనివాసస్థాన మెద్ది?

మన మేజాతివారి చరిత్రము నైన విమర్శించునపు డతీతకాలారంభము మొదలుకొని విమర్శింప నారంభింపవలెను. మనము వెనుకకుఁ బోయి విమర్శించినకొలఁదిఁ బురాణకథలు (Myths) ఐతిహ్యములు (Traditions) ప్రచురముగా నుండుకాలము మనవిమర్శలోనికి వచ్చును. ఇంక నావలకుఁ బోవుటకుఁ బ్రయత్నించితిమేని చిట్టచీఁకటివలె నేమియుఁ దెలియని కాలమునకుఁ బోదుము. కొన్నివిషయములలో గ్రీకుదేశచరిత్రమందువలెఁ జరిత్రకాలము (Historical period) క్రీస్తుశకమునకు ముందు వేయిసంవత్సరముల వెనుకకుఁ బోవును. కొంతకాలము క్రిందటఁ ద్రవ్వి తీయఁబడిన గోరీలు, కీర్తిస్తంభములు, స్మారకచిహ్నములుగా నిర్మింపఁబడిన మందిరములు, సమకాలికలిఖితప్రమాణములు మొదలగువానిచే నీజిప్టుదేశపువాస్తవచరిత్రము క్రీస్తునకు మున్నయిదువేల సంవత్సరములక్రిందటనే ప్రారంభ మయిన దని రుజువుచేయఁబడినది. ఈ దేశద్వయవిషయ మయి మన మేరీతిగా నాలోచించినను క్రీస్తుకు ముందయిదాఱువేలసంవత్సరముల నడుమనే చరిత్రకాల మారంభ మయిన దని యూహించుకొనవలయును. దానికి ముందుఁ బురాణకథ లైతిహ్యములు గాని మఱేమియు లేవు. చరిత్రకాలముకంటె ముందున్నమనుష్యుని (Prehistoric

man) వృత్తాంతమును దెలిసికొనుట కిప్పటి కున్నవానిలో నివియే ముఖ్యసాధనము లని ౧౮-వ శతకమునధ్యకాలమునఱకు విమర్శకు లభిప్రాయపడి యట్టి కథల నొకపద్ధతిగా నేర్పఱిచి వానిని వివరింప సాగిరి. ఈకథావివరణములలో నెద్దియుఁ దమప్రయోజనమును సాధించుటకు సమర్థ మయినసాధనములుగాఁ గనఁబడలేదని నిప్పటిపాతముగా విమర్శించు పాశ్చాత్యపండితులలోఁ గొందఱు నిశ్చయించిరి. కొంతకాలమునకు మఱికొందఱు శబ్దశాస్త్రసహాయముచే (Comparative Philology) నీపురాణకథల నైతిహ్యముల నూతనప్రక్రియచేఁ బరిశీలించి వానిలోనితత్త్వమును మెల్లగా గ్రహింప సాగిరి. ఇంతలో "కొలంబసు" నూతనప్రపంచమును క్రొత్తగాఁ గనుఁగొన్నట్లు భారతవర్షీయప్రాచీన భాషను బ్రాచీనమతగ్రంథములను గనిపెట్టుటవలనను, సంస్కృతభాషకు ఛందోఽవస్థానభాషకుఁ గలపరస్పరసంబంధమును, సంస్కృతభాషకు, నైరోపాఖండనివాసుల భాషలకుఁ గలపరస్పరసంబంధమును దెలిసికొనుటవలనను బ్రాచీనప్రపంచచరిత్రమును గుఱించి విద్వాంసుల కిదివఱ కున్నయభిప్రాయములు మాఱిపోయినవి.

ఐరోపాఖండమందు నివసించుముఖ్య మయినమనుష్యజాతుల ప్రాచీన నవీనభాషలకు భరతఖండనివాసు లగుబ్రాహ్మణులు జరదుష్ట్రమతానుయాయు లగువారు మాటాడుభాషలకుఁ గలపరస్పరసాదృశ్యము కనుఁగొనఁ బడినది. ఈహిందూయూరపియన్భాషల పరస్పరసంబంధసాదృశ్యములవలన నీభాషలన్నియు నొకప్రాచీనభాషయొక్క శాఖ లని కాని వికృతిభాష లని కాని మన మూహింపక తప్పదు. మాతృస్థానాపన్న మయినయొకభాష యుండవలయు నని మన మెప్పు డూహించితిమో యప్పు డట్టి భాషను మాటాడుప్రాచీనార్య జాతివా రుందు రని యనుమేయింపఁదగి యున్నది. పాశ్చాత్యపండితులు (Orientalists) వైదికగ్రంథసమితి నామూలాగ్రముగఁ గృషి చేసినతరువాతఁ బ్రాచీనమనుష్యుని చరిత్రమును గుఱించి వానిజ్ఞానమును గుఱించి కొంత యథార్థవృత్తాంతమును సంపాదించిరి. ష్రేడరుపండితుఁడు తాను వ్రాసిన ప్రాచీనార్యచరిత్ర (Antiqueties of Prehistoric times) మను గ్రంథమందార్యుల ప్రాచీననాగరకతను వారిపురాతనజ్ఞానమును నానాదేశభాషల శబ్దశాస్త్రమును సాధనముగాఁ జేసికొని విపులముగా వివరించెను. పౌరాణికులు (Mythologists) మనుష్యుఁడు హిమఘనీభావానంతరకాలపువాఁ డని (Post-glacial) యూహించి యాకాలమువఱకు వారిశోధనలను (Researches) సాగిం

చిరి. భూమియొక్క శీతోష్ణస్థితి యిపు డెట్లుండెనో యట్టి ప్రాచీనకాలమందుఁ గూడ నట్లే యుండె నని యొప్పుకొనఁబడినది. కావున నిపుడు మన కున్న శీతోష్ణస్థితికంటె నెంతమాత్రము మార్పులేని శీతోష్ణస్థితితోఁ గూడినదేశమం దీకల్పితకథ లన్నియుఁ బుట్టి వృద్ధి నొందిన వనునూహపై నివి వివరింపఁబడినవి. కొన్నివిషయములయం దీకథల వివరణము లంతతృప్తిగా నుండలేదు. ఇట్లు వేద మం దున్నకథ లన్నియు నుషోవాదము (Dawn theory) ననుసరించి గాని ఝంఝామారుతవాదము (Storm theory) ననుసరించి గాని వివరింపఁబడినవి. కొన్నివిషయములయం దీవివరణము లంత తృప్తిగా నుండక పోయినను నింద్రుఁడు గాలివాన కధిదేవత యనియు, వృత్రుఁ డనఁగా బ్రతిదినము సూర్యుఁ డస్తమించిన తరువాత లోకము నావరించు చీఁకటి తప్ప మఱి యెద్దియుఁ గా దనియు సమర్థించుటకు ఋగ్వేదమంత్రములే ప్రమాణము. ఈవేదకథల నీరీతిగా వివరించుక్రమము మొదట నిరుక్తకారు లగుయాస్కుఁడు, ఆర్ణవాభుఁడు, ఔపమన్యుఁడు మొద లగువారిచేతనే యారంభింపఁబడినది. తరువాత వేదమును గూలంకషముగాఁ గృషి చేసిన పాశ్చాత్యపండితులు వీనియందు మఱికొన్ని విశేషములఁ గనిపెట్టి వీనిని బెంచినను నిప్పటికి నివి యాస్థితిలోనే యున్నవి. ఆర్యజాతివారి యాదిమనివాసస్థాన మాసియాఖండమధ్యభాగమం దెచ్చటనో యుండె ననియు నచ్చటఁ జిరకాలము నివసించి యున్న యార్యసామాన్య సంఘమునుండి హిందార్యులు విడిపోయినపిమ్మట వేదసంహితలు రచింపఁబడిన వని యూహింపఁబడె ననియు సమశీతోష్ణస్థితి గల భూవలయభాగమందు (Temperate zone) నివసించిన యయ్యార్యశాఖవారి యభిప్రాయములు వేద సంహితలలో వ్రాయఁబడిన వనియుఁ గొంతకాలముక్రిందటివఱకు విద్వాంసుల కొకనమ్మక ముండెను. పందొమ్మిదవశతాబ్దము కడపటిభాగమందుఁ జేయఁబడిన శాస్త్రశోధనల (Scientific Research) వలన నీవాదము లన్నియు సమూల ఘాతముగాఁ గొట్టఁబడినవి. ఐరోపాఖండములో ననేకస్థలములయందు భూమి లోఁ బాఁతఁబడినవియును, రాళ్లతోను గంచుతోను జేయఁబడినవియునగుపని ముట్లు వందలకొలఁది కానవచ్చుటవలనఁ బురాతనవస్తువిచారణశాస్త్రజ్ఞులు (Archælogists) యుగప్రారంభమునకుఁ బూర్వము లోహము లేవియు లేక పోవుటవలన మనుష్యులు రాళ్లతోఁ జేయఁబడిన కత్తులు మొదలగుసాధనముల నుపయోగించినకాల మొకటి, తరువాతఁ గంచుతోఁ జేసినపనిముట్ల నుపయో గించినకాల మొకటి మఱికొంతకాలము గడచినపిదప నిప్పటి మనవలె నినుము

తోఁ జేయఁబడిన యుపకరణములను వాడుకచేయుచు జీవించినకాలము మఱి యొకటి యని మూఁడుకాలము లున్నట్లు నిశ్చయించిరి. ఈభూభువన మంతయు నొకకాలమందు హిమావృతమై యుండె ననియు నాకాలమందుఁగూడ మనుష్యుఁ డుండె ననియు నాకాలపుశీతోష్ణస్థితి (Climatic Conditions) ప్రకృతపు శీతోష్ణస్థితికంటె నత్యంతవిభిన్నముగా నుండె ననియుఁ గడచినశతాబ్దాంత భాగమున విమర్శకు లగుకొందఱు పాశ్చాత్యపండితులు కనుఁగొనిరి. భూమిలో నడుగునఁ జిరకాలముక్రిందటఁ బాఁతఁబడియున్న మనుష్యశవములను జన్తుశవములను వాని యస్థిపంజరములను త్రవ్వి పైకిఁ దీయించి పరీక్షించిన జన్తుశాస్త్రజ్ఞులు (Zoologists) యీదేశములయం దిట్టిప్రాచీనమనుష్యజాతు లిట్టిజంతుజాతులు పూర్వకాలమం దుండె నని నిశ్చయించిరి. పౌరాణికు లమర్చి పెట్టిన కాలమును దూరదర్శినీయంత్రము నింతకంటె దూరతరప్రదేశము కనఁబడునట్టు గుఱి చేయవలయును. ఇతిహాసపురాణకథావిమర్శమువలనఁ దేలినసారాంశములను శాస్త్రశోధనలచే నూతనముగాఁ గనుఁగొనఁబడిన సంగతులనుబట్టి సవరింపవలెను. ఇపుడు శబ్దశాస్త్రజ్ఞులు తమయభిప్రాయములను వ్యవస్థాపన చేయుటయం దధికజాగరూకత వహింపవలసి వచ్చెను. వారిలోఁ గొందఱు క్రొత్తగాఁ గనుఁగొన్న శాస్త్రరహస్యముల బలముచేఁ బుట్టినవాదముల సామర్థ్యము నొప్పుకొని సిద్ధిలోనికిఁ దెచ్చిరి. శార్మణ్యదేశపుపండితు లగు పెంక, పోషి మొదలగువారు వ్రాసినగ్రంథములవలన నార్యజాతివారి యాద్యనివాసస్థాన మాసియాఖండమధ్యభాగ మయియుండె ననువాదము సమూలముగా నిర్మూలింపఁబడినది. ఆర్యు లుత్తరదిక్కున నివసించి రని స్థాపింపఁబడినది. నూతనముగాఁ గనుఁగొనఁబడిన వేదగ్రంథములసహాయముచే నితిహాసములయుఁ బురాణములయుఁ దాత్పర్యము చక్కఁగాఁ దెలియఁబడినది. ఆర్యులప్రాచీనతమ లేఖ్యప్రమాణములుగా నొప్పుకొనఁబడిన వేదముల యర్థ మిప్పటికిని స్పష్టముగాఁ దెలియఁబడలేదు. క్రీస్తుకు ముందు కొన్నియబ్దశతకములకాలమందు బ్రాహ్మణములు రచింపఁబడినవి. ఆకాలమునాఁటికే వేదార్థము కొంత దుర్జ్ఞేయము కాసాగెను. నైరుక్తులు వైయాకరణులుఁ గష్టపడి కొంతమట్టుకు వేదముల యర్థము నచ్చటచ్చట నొకరీతిగా వివరింపక పోయినయెడల నీకాలమునకవి మఱింత దురవగాహము లయియుండవలసి వచ్చును. పాశ్చాత్యపండితులు శబ్దశాస్త్రసహాయముచేతను బురాణకథలచేతను బ్రకాశింపఁజేయఁబడిన వేదార్థమును బరిశీలించి స్వదేశవ్యాఖ్యాతలు చేసినవివరణక్రమములను గొంతము

ట్టుకు వృద్ధి నొందించిరి. ఉషోవాదము (Dawn theory) ఝంఝామారుత వాదము (Storm theory) వేద మందున్న కొన్ని కథల యాథార్థ్యమును దెలుపుటయందు మిగుల సహాయ మొనరించును. సులభశైలిలో వ్రాయఁబడి యున్నను దుర్జ్ఞేయార్థములు గలకొన్నివాక్యములు ఋగ్వేదమం దున్నవి. వ్యాఖ్యాతలు వానిపదములకు దండాన్వయమువ్రాసియుఁ జదువరులకు స్పష్టముగాఁ దెలియకుండ నేదో యొకయర్థమును గల్పించియు వ్యాఖ్యానముఁ జేసిరి. కావునఁ గొన్ని ఋగ్వేదమంత్రములయర్థ మిప్పటికి నెవ్వరికిఁ దెలియకుండ నున్నది. కడచినవత్సరశతకాంతమున నూతనముగా లోకమునకుఁ బ్రకాశింపఁ జేయఁబడిన నూతనశాస్త్రీయాంశములు పూర్వకాలపుమనుష్యునిచరిత్రమును వాని కాకాలమం దున్నవిజ్ఞానమును దెలిసికొనుటకుఁ జాలమట్టుకు సహాయ మొనరించినవి గావున నార్యజాతివారి ప్రాచీనవృత్తాంతమును దెలుఁపు వేదకథలను వేదవాక్యములను వివరించుటయం దట్టిశాస్త్రశోధనలు సాధకతమము లయి యున్నవి. వారె న్పండితుఁ డిప్పటిశాస్త్రశోధనలవలనఁ దేలిన సారాంశములను సహాయముగాఁ దీసికొని వేదకథలను నైతిహ్యములను బాగుగ విమర్శించి కొనకు మనుష్యజాతివారి ప్రథమనివాసస్థాన ముత్తరధ్రువసమీపమం దున్నభూభాగమం దుండు నని నిశ్చయించెను. ఇట్లు ఋగ్వేదమంత్రప్రామాణ్యమువలనను ఛందోవస్థాన (Zend Avesta) గ్రంథసంవాదము వలనను నార్యులప్రథమనివాసస్థాన ముత్తరధ్రువసమీపభూమి యని నిశ్చయింపఁబడుచున్నది. ఆఱుమాసముల పగలు నుమా రయిదుమాసముల రాత్రి నలువదియయిదుదినములయుషస్సు నాప్రదేశమం దున్నట్లును, నీయంధకారమునుండి విముక్తుల మయి మే మెపుడు సూర్యకాంతిని జూడఁగల మని మంత్రప్రణేతలు దేవతలను బ్రార్థించుచున్నట్లును దెలుఁపు వాక్యములు వందలకొలఁది ఋగ్వేదమునిండఁ గానవచ్చుచున్నవి.

II-27-14. అదితే మిత్ర వరుణో తమృళయద్వో వయం చకృమా కచ్చిదాగః। ఉర్వశ్యామభయం జ్యోతిరింద్రమానో దీర్ఘాఅభినశం తమిస్రాః.

టీక. ఓయదితీ, ఓమిత్రుఁడా, ఓవరుణుఁడా మేము మీవిషయమయి చేసినయపరాధమును క్షమింపుఁడు. ఓయింద్రుఁడా భయనివారక మగు వెలుఁగును మేము చూతుము గాక. ఈదీర్ఘాంధకారము మమ్ము నావరింపక పోవునుగాక.

1-44-6. యానః పీపరదశ్వినా జ్యోతిష్మతీ తమస్తిరః। తామస్మేరాసాథామిషమ్.

టీక. ఓ యశ్వినీదేవతలారా రసాదులచే ప్రకాశించు నేయన్నము మమ్ములను దృప్తిఁబొందించునో చీఁకటిని నశింపఁజేసి యట్టి యన్నమును మీరుభయులు మా కిత్తురుగాక.

ఈఋక్కులో నీయంధకారమునుండి తనను దొలఁగించి కరుణింపు మని మంత్రప్రణేత యశ్వినీదేవతలను బ్రార్థించుచున్నాఁడు.

VII-67-2. అశోచ్యగ్ని స్సమిధానో అస్మే ఉపో అదృశ్రంతమస శ్చిదంతాః అచేతి కేతురుషసః పురస్తా చ్ఛ్రియో దివో దుహితు ర్జాయమానః.

టీక. అగ్ని ప్రకాశించుట కారంభించినది. చీఁకటియొక్క యంతము కానవచ్చుచున్నది. తూర్పున నుష స్సగపడుచున్న దని యీఋక్కులోఁ జెప్పఁబడినది.

కాఁబట్టి యిట్టి యతిదీర్ఘ మగునీరాత్రి యొపద్రూప మని భయపడుచు నెట్లైన దీనిని దొలఁగింపు మని వేదకవులు దేవతలను బ్రార్థించుచున్నట్లు చెప్పఁబడినది.

మన యనుభవములో నున్న శీతకాలపురాత్రి వంటిదే యారాత్రియైనచో నాకాలపుటార్యులు సూర్యోదయము కాలే దని యింత భయపడవలసిన యవసర మే మున్నది? అరణ్యములలో నివసించు కిరాతులు సయిత మీకాలమందుఁ జీఁకటిని దొలఁగించుకొనుటకుఁ దగినకృత్రిమసాధనములను గల్పించుకొందురు. వారి కట్టిసాధనము లెవ్వియు నున్నట్లు కానరాదు. మనుష్యులే కాక దేవతలు కూడ నీదీర్ఘాంధకారములో మునిఁగి యున్నట్లు కొన్నిఋక్కులలోఁ గానవచ్చుచున్నది.

X-124-1. ఇమం నో అగ్న ఉపయజ్ఞమేహి పంచయామం త్రివృతం సప్తతంతుమ్ । అసో హవ్యవాళుతనః పురోగా జ్యోగేవదీర్ఘం తమ ఆశయిష్టాః.

ఇందులో నగ్ని దీర్ఘతమస్సులో నున్నట్లు చెప్పఁబడినది. శీతకాలపు రాత్రివంటి రాత్రియే యైనచో నీమంత్రమందుఁ బర్యాయపదము లగు "జ్యోక్", దీర్ఘమ్, అనుపదద్వయమును బ్రయోగించుటలో నౌచిత్యము కానరాదు. ఉత్తరధ్రువము (North Pole) దగ్గఱ దీర్ఘరాత్రి యుండె నని స్థాపించుటకు ఋగ్వేదమం దంతట విడిగా నున్నఋక్కులే గాక ఋగ్వేదము పదియవ మండలములో నూటయిరువదియేడవ సూక్త మంతయు నీదీర్ఘరాత్రిని గుఱించి చెప్పుచున్నది. ఈసూక్తములో నాఱవమంత్రము --

"యావయావృక్యం వృకంయవస్తేనమూర్మ్యే । అథానస్సుతరా భవ.

టీక. ఓరాత్రీ, మమ్ములను హింసించువృకము మాయొద్దకు రాకుండఁ జేయుము. మమ్ములను బాధించు తస్కరుఁడు మాయొద్దకు రాకుండఁ జేయుము. అనవరతము మాకు నీవు సుఖముగా దాఁటఁబడుదానవు (క్షేమంకరివి) కమ్ము."

ఈమంత్రములో నుపాసకుఁ "ఓరాత్రిదేవతా మాకు నీవు సుఖకరమయినదానవు కమ్ము." అని రాత్రిదేవతను బ్రార్థించుచున్నాఁడు.

అధర్వవేదమందు "ప్రపన్నోహం శివాం రాత్రిం భద్రే పారమశీమహి భద్రే పారమశీమహి" నయస్యాః పారం దదృశేనయోయువ ద్విశ్వమస్యాం నివిశతే యదేజతి। అరిష్టా సస్త ఉర్వితమస్వతి రాత్రి పార మశీమహి భద్రే పార మశీమహి."

టీక. దేనియంతము చూడఁబడకుండ నున్నదో దేనియందుఁ బ్రపంచక మంతయు మునిఁగియున్నదో దేనివలన లోకము భీతిల్లుచున్నదో యట్టియో రాత్రీ నిన్ను నేను శరణుసొచ్చితిని, నీయంతమును మేము పొందుదుము గాక.

తైత్తిరీయసంహిత 1-5-5-4

"చిత్రావసో స్వస్తితే పారమశీయ."

టీ. ఓరాత్రీ నీయంతమును మేము పొందుదుముగాక.

దీని బ్రాహ్మణము:—"చిత్రావసో స్వస్తితే పారమశీయే త్యాహ। రాత్రిర్వై చిత్రావసుః। అవ్యుష్ట్యైవా ఏతస్యై పురాబ్రాహ్మణా అభైషుః."

చిత్రావసు వనఁగా రాత్రి. అది తెల్లవాఱకుండ నుండుటవలనఁ బూర్వమందు బ్రాహ్మణులు భయపడిరి.

భాస్కరాచార్యకృత సిద్ధాంతశిరోమణి, గోళాధ్యాయము, సప్తమాధ్యాయములో 6, 7 శ్లోకములను జూడుఁడు.

"షట్ షష్టిభాగా భ్యధికాః పలాంశాః యత్రాధతత్రా స్త్యపరో విశేషః। లంబాధికా క్రాంతిరుదక్చ యావ త్తావద్దినం సంతతమేవ తత్ర। యావచ్చ యామ్యా సతతం తమిస్రా తతశ్చ మేరౌ సతతం సమార్ధమ్."

ఈశ్లోకములలోఁ గూడ మేరు వనఁగా నుత్తరధ్రువమునకుఁ బేరు. దాని దగ్గఱ సంవత్సరములో నాఱుమాసములు పగలు, నాఱుమాసములు రాత్రియు నని చెప్పఁబడినది.

"దైవే రాత్ర్యహనీ వర్షప్రవిభాగ స్తయోః పునః। అహ స్తత్రోదగయనం రాత్రిస్స్యా ద్దక్షిణాయనమ్ (మనుస్మృతి 1 అ. 67 శ్లో.)

టీ. రాత్రియనియుఁ బగలనియు దేవతలచే సంవత్సరము రెండు భాగములుగా విభజింపఁబడినది. ఆ భాగములలో నుత్తరాయణము పగలు, దక్షిణాయనము రాత్రి.

మహాభారతము, వనపర్వ, 164 అధ్యాయములో:—"విభక్తభావో నబభూవ కశ్చి దహోనిశానాం పురుషప్రవీర। బభూవ రాత్రిర్దివసచ్చ తేషాం సంవత్సరే నైవ సమానరూపః" (ఓయి పురుషశ్రేష్ఠుఁడా! అహోరాత్రములకు విభాగము లేదు. అచట నివసించువారికి రాత్రియుఁ బగలుఁ గలిసి దీర్ఘమయిన యొకసంవత్సర మగును.

ఈరీతిగా నతిదీర్ఘముగుపగలుకూడ నున్న దని చెప్పు మంత్రము లనేకము లున్నవి. వానిలోఁ గొన్నింటి నిచట వ్రాయుచున్నాను.

X-138-3. విసూర్యో మధ్యే అముచద్రథం దివో విదద్దాసాయ ప్రతిమానమార్యః। దృహ్యానిపిప్రో రసురస్య మాయిన ఇంద్రో వ్యాస్యచ్చకృవాన్ృజిశ్వనా.

IV-55-3. ప్రపస్త్యా మదితిం సింధుమర్కై స్వస్తి మీళే సఖ్యాయదేవీమ్। ఉభేయథా నో అహనీనిపాత ఉషాసానక్తా కరతామదబ్ధే.

V-54-5. తద్వీర్యం వో మరుతో మహిత్వనం। దీర్ఘం తతానసూర్యో నయోజనమ్.

దీర్ఘమయిన యుషస్సును గుఱించి కూడ ననేకమంత్రములు కలవు.

I-113-13. శశ్వత్పురోషా వ్యువాస దేవ్యథో అద్యేదం వ్యావో మఘోనీ। అథో వ్యుచ్ఛా దుత్తరాం అనుద్యూనజరా మృతా చరతి స్వధాభిః.,

ఇట్లు ఋగ్వేదమంత్రవిమర్శనమువలన నుత్తరధ్రువమందు దీర్ఘనిశలు దీర్ఘాహములు, దీర్ఘోషస్సు నున్నట్లును, వానిని వేదకవులు కన్నులారఁ జూచి తా మనుభవించిన యనుభవము నీరీతిగా వ్రాసినట్లును నిశ్చయింపఁబడినది. వేదమంత్రములను రచించిన ప్రాచీనార్యుల నివాసస్థాన ముత్తరధ్రువప్రాంతమందుఁ గానియెడల నిట్టివ్రాఁతలు సంగతములు కాకపోవును.

పైని వ్రాసిన వేదోక్తాంశము లన్నియు ఇరాన్ (Iran) దేశస్థుల (పారశీకదేశస్థుల) వేద మగుఛందోవస్థాన (Zend Avesta) గ్రంథములోఁ బ్రతిపాదింపఁబడిన యంశములతోఁ బూర్ణముగా సంపదించుచున్నవి. ఎట్లనఁగా; ఋగ్వేదమందువలె నీగ్రంథములోఁ గూడ నార్యుల మొదటినివాసస్థాన ముత్తరధ్రువసమీపమం దుండె ననియు, నాకాలమం దాప్రదేశము మనుష్యులు నివ

సించుట కుపయోగముగా నుండె ననియు నజ్ఞాతకారణములచే నయ్యార్యసంఘమంతయు నలుగడలకుఁ జెదరి పోయె ననియు, నట్లు చెదరి పోయినవారిలోఁ గొందఱు ఆగ్జస్ (Oxus) జాక్సారటీస్ (Jaxartes) సింధునది మొదలగు నదులసమీపమం దున్న దేశములకు వచ్చి స్థిరనివాసు లయి రనియుఁ దెలుపు వాక్యము లనేకము లున్నవి. ఛందోవస్థానము గూడ వేదమువలె ననాదికాలప్రవృత్త మని యిచట స్థాపించుట యనావశ్యకము. వేదము, అవెస్థా, అను నీరెండును నాద్యప్రవాహముయొక్క శాఖాద్వయ మని విమర్శకు లగువిద్వాంసు లందఱు నిర్వివాదముగా నొప్పుకొన్న విషయమే. కాని యీరెండింటిలో వేదమువలె నవెస్థ జాగరూకతతో మొదటినుండి రక్షింపఁబడ లేదు. అందువలన దీనికిఁ గొంత గ్రంథలోపము సంభవించినది. ఛందోవస్థానభాషకు సంస్కృతభాషకుఁ గలసాదృశ్య సారూప్యము లిఁక ముం దున్న గ్రంథభాగములోఁ గనఁబఱుపఁబడును. దీర్ఘాహములు, దీర్ఘనిశలు కల వని చెప్పువాక్యములు వేదమందు మెండుగాఁ గానవచ్చుచున్నవి, గాని, చిరకాలము వారు సుఖముగా నివసించి యున్న ప్రథమనివాసస్థానము నే హేతువుచే విడిచి పెట్టి దేశాంతరములకుఁ బోయిరో యాహేతు వేమియు నెచ్చటను జెప్పఁబడలేదు. అమితమగు మంచుచే నావరింపఁబడి నివాసమున కశక్యము కాఁగా నార్యు లాయుత్తరధ్రువప్రాంతమునుండి శీఘ్రముగా లేచి వచ్చి కొందఱు పడమటివైపు మఱికొందఱు దక్షిణమువైపు పోయి రని ఛందోవస్థానమం దొకవాక్యములోఁ జెప్పఁబడి యున్నది. ప్రళయకాలమం దీభూమి జలావృత మయి యుండు నని మనపురాణములలోఁ గూడ నున్నది. ఆకాలమున కర్వాచీనుఁ డగుపాణిని కూడ "కేకయమిత్రయుప్రళయానాం యాదే రియః" (7-3-2) అనుసూత్రములో "ప్రాలేయశబ్దము" ప్రళయశబ్దమునుండి పుట్టిన దని చెప్పుటచే నవస్థలోఁ జెప్పినట్లు మన యార్యులు మొదటినుండి మంచువలనఁ గలుగు నపాయము నెఱుఁగని వారు కా రని సూచన చేయఁబడుచున్నది.

ఈఛందోవస్థానగ్రంథము మనఋగ్వేదమువలె నతిప్రాచీన మయినదయినను, నేకారణముచేతనో కొంత గ్రంథము నష్ట మయినది. మిగిలినది రెం డధ్యాయములగ్రంథము. దానిలో వెండిడాడ్ (Vendidad) అనునది రెండు భాగములు కలది. దీనిని పాశ్చాత్యపండితు లగు Anquetil, Pietel, Spiegel, Haug, Bunsen, Darmesteter మొదలగువారు మిక్కిలి శ్రమతోఁ గృషిచేసి యాంగ్లేయభాషలో ననువాదములు వ్రాసి సారమయిన ప్రాచీన

చారిత్రాంశములను లోకమందు వెల్లడిచేసిరి. ఈమతగ్రంథములో నీశ్వరుని పేరు అహూరా మజ్డా (Ahura Mazda) ఈమతకర్తపేరు జోరోష్టర్ (జరదుష్ట్రుఁడు). అపోషా అనువాఁడామతస్థుల వృత్రాసురుఁడు. తిష్ట్రియా (Tishtrya) వారి యింద్రుఁడు. అపోషా (Apaosha) అనువాఁడుదకములను నిరోధింపఁగా తిష్ట్రియా యను పేరుగల యింద్రుఁడు వానిని జంపి జలమును బ్రవహింపఁజేసె నని యవెస్థలో నున్నది. ఈయంశము మనఋగ్వేదములో ననేకమంత్రముల యందుఁ జెప్పఁబడియున్నది. ఈదిగువ వ్రాయఁబడినమంత్రమును జదువుఁడు.

I-85-9. త్వష్టా యద్వజ్రం సుకృతం హిరణ్యయం సహస్రభృష్టిం స్వపా అవర్తయత్, ధత్త ఇంద్రో నర్యపాంసి కర్తవే అహన్వృత్రం నిరపా మౌజదర్ణవమ్.

టీక. దేవశిల్పి యగుత్వష్ట బంగారముతోఁ జేయఁబడినదియు వేయంచులు గలదియు నగునేవజ్రాయుధము నింద్రుని కిచ్చెనో దానిచే నింద్రుఁడు వృత్రాసురుని వధించి వాఁడిదివఱకు నిరోధించిన యుదకములను మరలఁ బ్రవహింపఁజేసెను.

ఈమతస్థులును సూర్యకాంతి లేకపోవుటచే దహనముఁ జేయఁజాలక శవముల నిండ్లలో నెలలకొలఁది యుంచుకొని రనియు, వీరి నివాసస్థాన మమిత హిమపాతముచే నశింపఁజేయఁబడె ననియుఁ జెప్పఁబడియున్నది. వీరు నివసించు స్థానమునకు ఐర్యన వేజో (Airyana Voejo) (ఆర్యనివేశము) అని పేరు. ఋగ్వేదమందుఁ జెప్పఁబడిన దేశములు, నదులు, దేవతలు, నీగ్రంథమందుఁగూడఁ జెప్పఁబడినవి. ఇందులోఁ బేర్కొనఁబడిన "రంఘు" అనునది—

X-75-6. తుష్టా మయా ప్రథమం యాతవేసజూః సుసర్త్వా రసయా శ్వేత్యా త్యా। త్వంసింధో కుభయా గోమతీం క్రుముం మేహంత్వా సరథం యాభిరీయసే॥ అనుఋక్కులోఁ జెప్పఁబడిన "రస" అనునదియే యనియు, నిది క్రుము, కుభ, గోమతి యనునదులతోఁ గలిపి చెప్పఁబడుటచే నిదియు సింధునది కుపనది యనియు సమర్థింపఁబడినది. అవెస్థలో "వరేణ" అనునది వరుణదేవతకుఁ బేరు. హప్తహెందు అనఁగా సప్తసింధువు. ఇది పంజాబుదేశమునకుఁ బేరు. ఇమ అనఁగా యముఁడు. వీవన్ఘాట్ అనఁగా వైవస్వతుఁడు. ఇట్లు విమర్శించినకొలఁది ఛందోవస్థానమునకు ఋగ్వేదమునకుఁ బ్రతివిషయమందును బహుళ మగుసాదృశ్యము చూపట్టుచున్నది. ఇట్లు ఋగ్వేదము అవస్థా

గ్రంథము నార్యుల ప్రాచీనవృత్తాంతమును దెలుపుటకు ముఖ్యమయిన లేఖ్యప్రమాణము లయి యున్నవి.

ఆర్యులు చిరకాలము తాము నివసించియున్న ప్రథమనివాసస్థానమును విడిచి విభక్తసంఘులై కొందఱు దక్షిణమువైపు మఱికొందఱు పడమటివైపు చెదరి పోయిరి. దక్షిణముగా బయలుదేఱినవా రాసియాఖండపు మధ్యభాగమందుఁ గొన్నాళ్లుండి తరువాతఁ గ్రమముగా భరతఖండమునకు వచ్చి పాంచాలదేశములో సింధునదీతీరమందుఁ గొంతకాలము కృతనివాసులై యుండి పిమ్మట భరతఖండమం దంతట వ్యాపించిరి. పడమటివైపు పోయినవా రైరోపాఖండపు దేశముల నాక్రమించిరి. మొదట నీయార్యు లందఱు మాటలాడు భాష, మతము, నాచారము లొక్కటియే యనియు వీరిమూలపురుషులు కూడ నొక్కరే యనియు శబ్దశాస్త్రముచేతను (Comparative Philology) నానాదేశ పురాణకథలచేతను (Comparative mythology) రుజువు చేయఁబడినది.

4. హిందూ ఐరోపా భాషాకుటుంబము.

Hindu European family of Languages.

ఆదిమనివాసస్థానమును విడిచి నలుదెసలకుఁ జెదరి పోయిన యీయార్యులభాష, వీరాశ్రయించిన దేశములఁ బట్టియు నాదేశముల శీతోష్ణస్థితిని బట్టియు నింక ననేకకారణములఁ బట్టియుఁ బలుతెఱఁగులుగా మాఱి కాలక్రమమున ననేకభాష లయినవి. ఆభాష లెవ్వి యనిన; 1. ఆర్యభాష, 2. అర్మీనియన్భాష, 3. గ్రీకుభాష, 4. ఆల్బేనియన్భాష, 5. ఇటాలిక్భాష, 6. కెల్టిక్భాష, 7. జర్మానిక్భాష, 8. బాల్టిక్ శ్లవోనిక్భాష యని యెనిమిదిభాషలు. వీనిలో నార్య భాషాసంఘము హిందూశాఖ యనియు ఇరేనియన్ శాఖ యనియు రెండుభాగములుగా విభజింపఁబడియున్నది.

1. ఇరేనియన్ శాఖ.

దీనిలోఁ బ్రాచీన ఇరేనియన్భాష, నవీన ఇరేనియన్భాష యని రెండు భాష లున్నవి. ప్రాచీన ఇరేనియన్భాష ఛందోవస్థానభాష యనియుఁ బ్రాచీనపారశీకభాష యనియు రెండుతరగతులుగా విభజింపఁబడినది. పారశీకులమంత్రగ్రంథ మగుఛందోవస్థానము ఛందోవస్థానభాషలో వ్రాయఁబడినది. దీనిలోఁ బ్రాచీనభాగము క్రీస్తుకుముం దనేకసంవత్సరశతములక్రిందట రచింపఁబడినది. ఈప్రాచీనఛందోవస్థానభాషకు గాథాభాషయని మఱియొక పేరు కలదు. ఇది సంస్కృతమునకు మిక్కిలి దగ్గఱభాష. క్రీస్తుకు ముం దయిదు

వందల సంవత్సరముల క్రిందట జీవించిన డెరయస్ మొదలగు అచి మినిడియన్ రాజులశాసనము లీప్రాచీన పారశీకభాషలో వ్రాయఁబడియున్నవి.

క్రొత్త ఇరేనియన్‌శాఖలో నూతనపారశీకభాష, పామర్, ఆఫ్ఘన్, బెలూచి, కురుడిష్ మొదలగు ననేకావాంతరభాష లున్నవి.

2. హిందూశాఖ.

దీనిలో ఋగ్వేదభాష యనియు లౌకికసంస్కృతభాష యనియుఁ బ్రాకృతభాష యనియు మూఁడుతరగతులు గలవు. మిక్కిలి పురాతన మగు వేదభాషలో ఋగ్వేదసంహిత వ్రాయఁబడినది.

పైదేశమునుండి వచ్చిన యార్యు లీభరతఖండమందు వ్యాపించిన తరువాత వీరితోఁ దఱచు సంబంధము గలిగియుండు నీదేశపు టాదిమనివాసు (Aboriginies) లార్యులభాష నుచ్చరించుట కష్టముగాఁ గాన్పించుటచేఁ బలుకవలసినవిధమునఁ బలుకలేక వర్ణలోప వర్ణవ్యత్యయాదులచే నార్యులభాషకు వికృతిఁ గలిగింప సాగిరి. ఇట్లు నానాఁటికి మాఱుచుండెడి తమభాషాస్థితిని జూచి సంస్కరింపఁ దలంచి కొందఱు ఋషులు, వర్ణోచ్చారణము, వర్ణసంధి మొదలగు వానికి ననేకనియమము లేర్పఱిచి ప్రాతిశాఖ్యలను, మఱి కొందఱు శబ్దవ్యుత్పత్తులను (Derivation) దెలుపు నిఘంటువులను, కొందఱు వ్యాకరణములను వ్రాసి యప్పటికి నిలిచియున్న భాష కంతకును నియమముల నేర్పఱిచి సంస్కరించిరి. ఇది సంస్కరింపఁబడిన భాషయగుటచే సంస్కృతభాష యని పేరొందెను. ప్రాచీనార్యభాష యగు వేదభాషకంటెఁ గొన్నివిషయములలో నిది విభిన్న మయినది గావునఁ బాణిన్యాచార్యుఁడు దీనికి లక్షణముఁ జెప్పినవుడు తనయష్టాధ్యాయిసూత్రములలోఁ బలుచోట్ల దీనిని భాష యనియే వ్యవహరించెను. ఇది చిరకాలము మనుష్యులచే మాటలాడఁబడు భాష యై (Spoken language) యుండెను. ఇట్లు సంస్కరింపఁబడిన భాషనుండియే ప్రాకృతభాష లుత్పన్నము లయినవి. ఈయంశ మంతయు నేను లోఁగడ వ్రాసియున్న "ప్రాకృతభాషోత్పత్తి" యనువ్యాసములో విపులముగాఁ జర్చించితిని.

ప్రాకృత భాషలు.

వీనికి మధ్యకాలపు హిందూభాష లనిపేరు. ఈగుంపులో మహారాష్ట్ర, జైనమహారాష్ట్రీ, మాగధీ, అర్ధమాగధీ, శౌరసేనీ యనుభాషలు కలవు. ప్రాకృత వ్యాకరణకర్త యగుమార్కండేయుఁడు వీనికి భాషావర్గ మని పేరిడెను.

English	Sanskrit	Zend	Greek	Latin	Gothic	Letunian	Irish	Slavonic
Horse	asva	aspa	hippos	equ us	aihna	aszwa	erh	
Pig	sukara	hu	hus	sus	su			
Sheep	avis		owis			ewe	oi	awis
Cattle	pasu	pasu		pecu	faihu			
night	nakta		nukt	noct	naihta	natetis		nosti
mouse	mushaka	musheke	mus	mus	mus			myse
mead	madhu	madhu	methu			midus		medu
Yoke	yugam	yugam	zugom	jugom		jungas		
Red	rudhiras		eruthros	ruber		rands	ruad	rudru
father	pitar	pita	pater	peter	fador		athir	
mother	Mata	mair	mater	mater			Mathir	mati
brother	bhrater	broter	phrater	frater	brodar	brotis		
bear	bharami		phero	fers	baira			
thou	tvam	tum	tu	tu	du	tn		
six	shas		hex	sax	saihs		ses	te
ten	dasa	das	deka	deoem	taihun			desente
son	Sunu	hunu						synu

తక్కినవి యపభ్రంశ, పైశాచి, చూలికాపైశాచి యనుభాషలు. బౌద్ధులకు పాలీభాషవలె జైనుల కర్ధమాగధీభాష మతభాష.

←≻— క్రొత్త హిందూభాషలు. —≺→

గుజరాతీ లేక మార్వారీ, శౌరసేన్యపభ్రంశమునుండి యు, మరాటీ భాష మహారాష్ట్రీ యపభ్రంశమునుండియు, బిహారీ, పాశ్చాత్యవంగభాషయు మాగధీ యపభ్రంశమునుండి యుఁ బుట్టినవి. ఇవిగాక ఆసామీ, నేపాళీ, కాశ్మీరీ, ఉరియా, బంగాళి, హిందీ, పంజాబీ, సింధీ, గుజరాతీ మొదలగు భాష లా యాయి దేశములందు వ్యవహరింపఁబడుచున్నవి.

5. పూర్వోక్తము లగునార్యభాషలకుఁ గలపరస్పరసంబంధము.

ప్రక్కపుటలోఁ జూపఁబడిన పట్టికలో వ్రాసిన యాయాయిభాషాశబ్దముల యర్థసాదృశ్యమును, రూపసాదృశ్యమును విమర్శించి చూడఁగా నీభాషలకుఁగలపరస్పరసంబంధము మనకు స్పష్టమగును. ఈపట్టికలో మనుష్యులకు మచ్చికపడిన జంతువుల పేర్లు, వస్తువుల పేర్లు, గుణవాచకములు, పనులను దెలుపు మాటలు, వావివరుసలను బోధించుపదములు, సర్వనామశబ్దములు, సంఖ్యావాచకములు చేర్పఁబడినవి.

పట్టికలోఁ జూపించిన నానాభాషాశబ్దముల కెట్టిపరస్పరసారూప్య మున్నదో చదువరులు చూతురుగాక. అల్ప మగువర్ణవ్యత్యయ వర్ణవికారములనొంది యొక భాషలోని శబ్దము మఱియొకభాషలో వాడుక చేయఁబడుచున్నది. ఈపదము లన్నియు నొకభాషనుండి యిం కొకభాషలోని కెరవు తేఁబడినవా లేక యే మాతృభాషనుండి యీయార్యభాష లన్నియు నుత్పన్నము లయినవో యట్టి మాతృభాషలోనివా? యనునీయంశమును నిశ్చయించుట సులభము కాదు. అయిన నీయార్యభాషల స్వభావమును బట్టి చూడఁగా Latin లో నొకశబ్దము గ్రీకుభాషలోనిది యనియు గ్రీకుభాషలోని శబ్దమొకటి జర్మనీభాషలోనిది యనియుఁ జెప్పుటకు మాత్ర మవకాశము కలదు. విదేశీయశబ్దములను విడిచిపెట్టి యీభాషల కన్నిటికిఁ బొదువుగా నున్నశబ్దరూపములు క్రియారూపములు వీని కుత్పాద్యమయిన మాతృభాషలో నివియేయనియు విభాగావస్థయందుఁ దమ కుపయోగ మయినలక్షణముల నన్నింటిని మాతృభాషనుండి స్వీకరించినవనియు మనము చెప్పఁగలము.

పట్టికలోఁ జూపింపఁబడిన యార్యభాష లన్నిటిలోఁ బొదువుగా నున్న శబ్దము లార్యసంఘము విడిచిపోవుకాలమునకుఁ బూర్వమం దుండవలెను. అందు

వలన నార్యు లా ప్రాచీన కాలమం దెట్టిజ్ఞానము కలవారై యున్నారో యేమి చూచియున్నారో యేమి వినియున్నారో దానినంతయుఁ దెలుపుట కవి సాక్షులై యున్నవి. ఇందు కుదాహరణముగా నశ్వమనుశబ్దమును దీసికొని విచారింతము. దీనికి ఋగ్వేదభాషలో "ఆశు" అని పేరు. "ఆశు" అనఁగా శీఘ్ర మని యర్థము. దాని శీఘ్రతను బట్టి యాజంతువున కాపేరు కలిగినది. దీనితో సంబంధించిన వధ్రీ ఖలీన శబ్దములకు సరి యియిన (Ephirus) ఎఫిరస్, చలీన అను గ్రీకుశబ్దము లున్నవి. సం-అజ-గ్రీకు-ఐజ్. (aig) ఈ అజధాతువునుండి పుట్టినశబ్దమునకు తోలఁబడుజంతు వని మొదటియర్థము. దీనితో సంబంధించిన శబ్దములు. సం "అజిన-గ్రీకు-అల్జిస్- (algis) శ్లావోనిక్-అజ్నో (aznc) మొదలగునవి. వీని మొదటియర్థము మేఁకతోలు, తరువాత సామాన్యముగా జంతు చర్మము. అట్టులే సం॥ పురీ, గ్రీకు-పోలిస్ (Polis)

Gr.	Latin,	German.
ములె	మోలా	ములి
(mule)	(mola)	(muli)

ఈశబ్దము లన్నియు నార్యులు సంఘమునుండి విడిపోకమునుపు పిండిఁ జేయుసాధనము నెఱింగియుండి రని సాధించుటకు సాక్ష్య మిచ్చుచున్నవి. ఈ కాలమందు మన కున్నసాధనముల వంటివి యపుడు వారికి లేక పోవచ్చును. ఇపుడు మనము వాడుకచేయు తిరుగలి వంటి దొకటి వారి కుండఁబోలును. పైనిఁ జెప్పఁబడిన శబ్దము లన్నియు నార్యభాషలోని "మర్" అను ధాతువునుండి పుట్టినవి. కాని వేఱు వేఱు ప్రత్యయములు చేర్చుటచే నీశబ్దరూపములు సిద్ధించినవి. సంస్కృతభాషలో నీసాధనమునకు పేషణీ యని పేరు. ఇది రుధాది యగుపిష్‌ధాతువునుండి పుట్టినది.

దున్నుట యనునర్థముగల అర్ ధాతు వార్యులు కృషీవలు లయి జీవించి రని తెలుపుచున్నది. పడవ గడపు తెడ్లచే నీటిని కదలఁగొట్టుట యని కూడ నీధాతువున కర్థము. అరిత్రశబ్ద మీధాతువువలనఁ బుట్టినది. దీనికి గ్రీకుభాషలో అరెట్మస్- Latin లో రేమస్ - లిథూనియన్భాషలో ఇర్కస్, Irish భాషలో రామ్.

"నాఁగలిచే దున్నుట" అనునర్థములో నీ "అర్" ధాతువునుండి మఱికొన్ని శబ్దములు పుట్టుచున్నవి. గ్రీకు-అరోగోథిక్-అజాన్- (Latin) అర్తి. ఈ ధాతువునుండి పుట్టిన మఱికొన్ని ప్రాచీనశబ్దములు కలవు. సం॥ ఇరా-ఇడా.

(భూమి) అర్వరాశబ్ద ముర్వరగా మాఱినది, జందభాషలో "ఉర్వర" అనఁగా భూమిలోఁ బండినపంటకుఁ బేరు. ఒకశబ్దమునకే యొకభాషలో నొకయర్థము మఱియొకభాషలో మఱియొకయర్థము కలుగును. భ్రాతృశబ్దము గ్రీకుభాషలో సోదరుఁ డనునర్థమును విడిచి యొకజాతిలోఁ బుట్టినవాఁ డని చెప్పుచున్నది. కావున నార్యు లందఱు మొదటి స్థానమునుండి చెదరి పోయినతరువాతఁ గూడ గ్రీకులు హిందూ ఆర్యులతోఁ గొంతకాలము కలిసి యుండి రని మన మూహింపవలసి యున్నది. అట్లు కానియెడల సంస్కృతశబ్దములకు గ్రీకుశబ్దములకు నిట్టిరూపసాదృశ్యము గలుగక పోవును.

సంస్కృతము.	గ్రీకు.	సంస్కృతము.	గ్రీకు.
పురీ - - -	పోలిస్	జాను - - -	జోను
పత్ని - - -	పోట్నియా	అజస్ - -	అజన్
వరుణ - -	ఔరణస్	అజ్ర - - -	అజ్రస్
వస్తు - - -	అస్తు	పద - - -	పెడో
అస్థి - - -	అస్టియో	ఉరా - - -	ఎయిరస్
ఉర్వరా - -	అరోరా	పృఛ్ - - -	ప్లైకో
దారు - - -	డోరు	క్రా (to cut) -	కెయిరో
క్షుర - - -	జురస్	నౌస్ - - -	నౌస్
పరశు - -	పెలికస్	అర్జునీ - -	అర్జునిస్.
మనస్ - -	మెనస్.		

పైని వ్రాసినశబ్దముల పట్టికవలన నార్యభాష లన్నిటిలో సంస్కృతమునకు గ్రీకుభాషకు హెచ్చయినసాదృశ్య మున్నట్లు కానవచ్చుచున్నది. తక్కిన శాఖలవా రొకరు మఱియొకరిని విడిచి దేశాంతరమునకుఁ బోయినను హిందూ ఆర్యులు గ్రీకులు కొంతకాల మొకచోటఁ గలిసియుండి రని యిందువలన ననుమేయింపఁదగియున్నది.

గ్రీకుభాషకంటె జందుభాషకు సంస్కృతముతో నధికతరసాదృశ్యము కలదు. పశ్చిమోత్తరముగా వలస పోయిన యార్యు లెఱుంగనిదేవతల నామములు మఱికొన్ని శబ్దవిశేషము లీయుభయభాషలలోఁ గానవచ్చుచుండుట చేత నీరెండుజాతులవారు నొకచోటఁ జిరకాలము కలసి మెలసి యున్నట్లు తోఁచుచున్నది. సంస్కృతములోఁ "బ్రకాశించువాఁ" డని యర్థమిచ్చు "దేవ"

శబ్దమునకు, అశ్వినీదేవతలకుఁ బేరైన "నాసత్య" శబ్దమునకు, ఇంద్రశబ్దమున జెండవెస్థలో రాక్షసుఁ డనువిపరీతార్థ మెట్లు వచ్చినదో శబ్దశాస్త్ర (Philologists) లెవ్వరును జెప్పఁజాల రైరి. అపాన్నపాత్, గంధర్వ, య ప్రభృతి దేవతానామములు జెండుభాషలో నున్నవి. హిందువులు తప్ప రార్యశాఖలవారీదేవతానామముల నెఱుంగరు. ఇవిగాక యింకఁ బెక్కుశ ములు సంస్కృతమునకు జెండుభాషకుఁ బోదుపుగా నున్నవి. అవి యీ దిగ వ్రాసిన పట్టికలోఁ జూపింపఁబడును.

సంస్కృతము.	జెండు.	సంస్కృతము.	జెండు.
అశ్వతర - -	అస్తర్	నౌస్ - -	నావి
అద్వేష -	అద్వేష	తక్షన్ - -	తస్‌హన్
అనృత - -	అనరత	క్రవిస్ (flish)	కృవిద్రు bloody spean
అనర్ఘ - -	అనరేఘ	అస్థి - -	అస్తి
అనార్య -	అనైర్య	మజ్జా - -	మంగా
శ్యేన - -	శేన	మధు - -	మధు
కశ్యప - -	కశ్యప	తన్ (to stretch)	తన్
మత్స్య - -	మస్య	వయామి -	ఉఫ్యేమి
సేతు - -	హేతు	పిష్ - -	పిష్
సోమ - -	హోమ	విష - -	విష
సేన - -	హేన	కలమ - -	ఖలమ్
సూను - -	హూను	ఉర్వరా - -	ఉర్వర
మాతా - -	మాత	అజ్ర - -	అజ్ర
పితా - -	పిత	రథ - -	రథ
దుహితృ -	దుగ్ధర్	చక్ర - -	ఛఖ్ర
భ్రాతృ - -	భ్రాతర్	ధాన (corn) -	ధాన
శ్వసుర - -	హ్వసుర	యవ - -	యవ
జామాతర్ -	జామాతర్	సమా (year)	హమా
స్నుషా - -	సుహ్నర్	ద్రు (tree) -	ద్రు (spear)
పతి - -	పైతి	శరద్ - -	సరధ
పశు - -	పసు	హిమ - -	హిమ
పాయు (annus)	పాయు		

సంస్కృతము.	జందు.
ఉక్షన్ - -	ఉఖ్ క్షన్
గో - - -	గవొా
వత్స - -	వత్స
వృషన్ - -	అర్షన్
సూకర - -	హు
శ్వన్ - -	స్పన్
అశ్వ - -	అస్ప
పుత్ర - -	పుత్ర
క్రిమి - -	కెరిము
అహి - -	అఝి
వి (bird) -	వి
దక్షిణ (Right)	దన్‌హిన
జాను - -	ఝను
కక్ష - -	కస్‌హ
శ్రోణి - -	స్రయోని
దంత - -	దంతన్
పత్నీ - -	పద్నీ
వృక - -	హ్వృక
ధామన్ - -	దామన్
ద్వార - -	ద్వార
పథన్ - -	పథ్

సంస్కృతము.	జందు.
అశ్మన్ - -	అస్మన్
ఇషు - -	ఇషు
హరిత - -	జరిత
హిరణ్య -	జరణ్య
రజత - -	ఇరజత
అయస్ (steel)	అయన్
జని (wife) -	జని
శిరస్ - -	సర
పార్ష్ణి - -	పష్న
బాహు - -	బాజు
భ్రు (brow) -	బ్రువత్
అక్షి - -	అషి
అశ్రు - -	అస్రు
యకృత్ -	యకర
విద్ - -	విద్య
జ్ఞాన - -	జన్
బుధ్ - -	బుద్
భాగ - -	బాఘ
హృదయ -	జరధ్య

జందు సంస్కృతభాషలు కొంచెము హెచ్చుతగ్గుగాఁ గవలపిల్లలవలె నున్నను దత్తల్లక్షణములలో భిన్నముగా నున్నవి. గ్రీకు, Latin, శ్లావోనిక్, ట్యూటోనిక్, కెల్టిక్ భాషల శబ్దములతో సదృశమయిన శబ్దములు సంస్కృత భాషలో ననేకము లున్నట్లు పైపట్టికవలన స్పష్ట మగుచున్నది. కాని జందు భాషలో నొకపద మయిన నాభాషాపదములకు సదృశ మయినది కానరాదు. జందుభాష యల్పమయి యుండుటయే దీనికిఁ బ్రధానహేతు వని శబ్దశాస్త్రజ్ఞు లభిప్రాయపడుచున్నారు. ఈభాష యింత చిన్నదిగా నున్నను, పశ్చిమోత్తరముగాఁ బోయిన యార్యశాఖవారి భాషలలోనున్న శబ్దములు కొన్ని దీనిలోఁ గాన

వచ్చుచున్నవి. అవి సంస్కృతములో లేవు. చిరకాలము వృద్ధినొందుట వలనఁ బుట్టినదియు వ్యాకరణముచే విధింపఁబడినదియు నగు నుచ్చారణము (Pronunciation) నంగభూతము లగునీభాషల కన్నిటికి సమానముగా నుండుట వలన నార్యభాషాకుటుంబమున కంతకుఁ గలిగిన సాంద్ర మగుసంబంధ మీరీతిగాఁ గనఁబఱుపఁబడినది.

పదాంతమందుఁ జేర్పఁబడు ప్రత్యయము లగు సం - క, జండు - క, గ్రీకు - కె, గోథిక్ - హ-Latin క్వె - కెల్టిక్ చ - మొదలగునవి - కాలక్రమమున నీభాష లన్నియు నెట్లు పెరిఁగినవో యావిధమును దెలుపుచున్నవి. సముద్రోదకమును గాని భూమిని గాని "కదలఁగొట్టుట" అను నర్థమిచ్చునదియు నార్యభాషల కన్నిటికి సామాన్యముగా నున్నదియునగు "అర్" ధాతువు కృషితో సంబంధించిన పనులను దెలియఁజేయుటకు దక్షిణోత్తరశాఖవారి వాడుకలో నిల్చిపోయినది. కాని పూర్వదక్షిణశాఖవారిధాతువునకు బదులుగా "కృష - విలేఖనే" అను ధాతువును వాడుకచేసిరి. ఈధాతువునుండి కృషి, కృషీవల, కర్షక మొదలగు శబ్దములు పుట్టినవి. ఈధాతువునుండి పుట్టిన కృష్టి, చర్షణి అనుశబ్దములు మొదట దున్నుకొనువాఁ డని యర్థము గలవి యయినను, ఆర్యశబ్దమువలె వేదభాషలో సామాన్యముగా మనుష్యవాచకము లయ్యెను. ఆర్యభాష లన్నింటికిఁ బొదుపుగా నున్నదుహితృశబ్దము తొలిని పాలుపితుకునది యని యర్థమిచ్చునది. ఇది "దుహ్ ప్రపూరణే" అను నదాదిధాతువునుండి పుట్టినది. పశ్చిమోత్తరశాఖవారు "పాలుపిదుకుట" యను నర్థమందు దుహ్ధాతువును విడిచి దానికి బదులుగా మృజ్ధాతువు నుపయోగించిన ట్లీక్రింద వ్రాసిన శబ్దములవలనఁ గానవచ్చుచున్నది.

గ్రీకు ఎమల్గో. Latin మల్జియో. జర్మన్ మిల్చ్, శ్లవోనిక్ మ్లుజా, ఐరిష్ బ్లిజిమ్.

ఆర్యభాషలలో స్వర్ణవాచకము లగు శబ్దము లన్నియు నొకధాతువు నుండి పుట్టినవి. జండు సంస్కృతభాషలలో నాధాతూత్పన్నము లగుశబ్దములు కూడ నొక్కటియే. సం. హిరణ్య - జండు - జరణ్య. వెండిని జెప్పుశబ్దములు కూడ నేకధాతూత్పన్నములే. సం॥ రజత, జండు - ఇరేజిత. పూర్వదక్షిణశాఖవారి భాషలలో సారాయి (Wine) ని దెల్పుమాట లేదు. పశ్చిమోత్తరశాఖవారి భాషలలో సోమలతకుఁ బేరు లేదు.

ఇట్టి యార్యభాషల కన్నింటికిఁ బరస్పరసంబంధము పరస్పరసాదృశ్యము మనము కనుఁగొనఁగలిగినను వీనికన్నింటికి మొదటిది యగుమాతృభాషనుండి యీభాష లెపు డుత్పన్నము లయినవో మన యార్యులందఱు సంఘీభావమును విడిచి యెపుడు పైకిఁ జెదరిపోయిరో యాకాలమును శబ్దశాస్త్రసహాయముచేఁ గనుఁగొనుట మిక్కిలి దుష్కరము. సంస్కృతము ప్రాకృతభాషలుగాను Anglo-Saxon ఇంగ్లీషుభాషగాను Latin భాష ఫ్రెంచిభాషగాను మాఱుట కెన్నో వందలసంవత్సరము లగును. ఆవిధముననే Latin, గ్రీకుభాష, సంస్కృతము మాతృభాషనుండి వేఱయి యిప్పుడు వాని కున్నపరస్పర భేదము పుట్టుట కెంతకాల మయియుండునో మనకు నిర్ణయింప శక్యముకాదు. ఇట్టి పరస్పర భేదము భాషల కెట్లు కలిగినది? అనుప్రశ్నకు సమాధానముగా లోఁగడఁ గొన్ని హేతువులఁ జెప్పియుంటిని. భాషలో మార్పులు కలుగుటకు రెండు ముఖ్య కారణములు గలవు. వీనిలో మొదటిది ఆభ్యంతరము - రెండవది బాహ్యము. ఆభ్యంతర - ముచ్చారణాసౌష్ఠవము. బాహ్యము - రాజపరివర్తనము, సాంఘిక విప్లవము మొదలగునవి. నార్మనులు చెడఁగొట్టకపోయినయెడల Anglo-saxon ఇంగ్లీషుభాషగా మాఱకపోవును. Frank లను నొకమోటుజాతివారు విప్లుతి నొందింపకపోయినయెడల Latin భాష - ఫ్రెంచిభాషగా మాఱకపోవును. ఛందోవస్థానభాష చెడుటచేఁ బుట్టినపారశీకభాషలో మహమ్మదీయుల యభియోగములవలనఁ బారశీకదేశమునకు సంభవిల్లిన నానావిధబాధలను దెలియఁజేయుగుఱుతు లిదివఱకుఁ గానవచ్చుచున్నవి. సంస్కృతభాష గ్రీకుభాష వికృతినొందకుండ నెంతకాలము పరిశుద్ధముగా నుండెనో మన మెఱుఁగము. లిఖితరూప మగువాఙ్మయము కొన్ని దేశములలోఁ గ్రొత్తగాఁ గలిగెను. క్రీస్తుశకమునకు మున్న యిదవశతకముపఱకు మనభరతఖండములో వ్రాఁతపుస్తకము లున్నట్లు రుజువుచేయుటకుఁ దగినసాధనము లెవ్వియు లేవని పాశ్చాత్యపండితులు వ్రాసియున్నారు.

6. ఛందోవస్థానభాష.

జండవెస్థా అనునది యగ్నినుపాసించు పారశీకులమతగ్రంథము. ఈ జాతివారు పారశీకదేశమందుఁ జెదరియున్నారు. ఈపారశీకుల ప్రథమనివాసస్థానము ఇరాన్ దేశము. వీ రవలంబించిన మతము ఆసియాఖండములో గొప్ప మతబోధకులలో నొకఁడైన జోరోస్టర్ (జరదుష్ట్ర) అనువాఁడు స్థాపించినది. కావున అవెస్థా అనునది గొప్పగ్రంథము. దీనిలోఁ బారశీకదేశస్థుల ప్రాచీన

మతము, ఆచారములు, ధర్మములు, మతసిద్ధాంతములు ప్రతిపాదింపఁబడి యున్నవి. దీనిలోని నవీనభాగము కొలఁదికాలముక్రిందటి దైనను ప్రాచీనభాగము ఋగ్వేదముతోఁ దుల్య మగుప్రాచీనత కలది. ఈయవెస్థామత మొకకాలమందుఁ బ్రపంచకములో నుండెడు గొప్పమతములలో నొకటియై యుండెను. క్రీస్తుశకమునకు ముందు వేయిసంవత్సరములకాలము ఉచ్చదశలో నుండి అచిమినియన్ రాజు లగు సైరస్, డెరయస్, జ్జర్జస్ మున్నగువారి మతమయి యుండి అలెగ్జాండరు దండయాత్రచే క్షీణదశ నొందింపఁబడెను. ఈమతసంబంధమయినగ్రంథము లనేకములు నష్ట మయిపోయినవి. క్రీస్తుశకప్రారంభమందీమతము పునరుజ్జీవిత మయినను మహమ్మదీయుల దండయాత్రలచేఁ దిరుగఁ దల నెత్తకుండఁ జెడఁగొట్టఁబడెను. జోరోష్టర్ మతస్థు లనేకులు మహమ్మదీయులచే హింసింపఁబడినవారై ప్రాణభీతిచే నవశముగా మహమ్మదీయమతమును స్వీకరించిరి. అపుడు కొందఱు మహమ్మదీయుల బాధల కోర్వఁజాలక స్వదేశమును స్వజనమును విడిచి హిందూదేశమునకుఁ బాఱిపోయి యచటఁ దల దాఁచుకొనిరి. అట్టియుపద్రవములలో నశింపఁగా మిగిలిన కొన్నిగ్రంథము లిప్పటికి మిగిలినవి. గాఢ మగుమతభక్తి గలమఱికొందఱు తురుష్కులొనర్చు హింసల కోర్చి స్వదేశమందే నిలిచిరి. ఇపు డీపారశీకులు పదివేలమంది పారశీకదేశములోను నెనుబదివేలమంది హిందూదేశములో నున్నారు. ఇపుడు నిలిచియున్న అవెస్థాగ్రంథము వీరిచేతనే రక్షింపఁబడినది. అవెస్థాశబ్దము "అవెష్టక్" శబ్దముయొక్కవికృతిరూపము. ఇది మతగ్రంథములకుఁ బేరు. ససేసియన్ రాజులకాలమునాఁటి పహ్లావీభాషాసంబంధ మగు నీ అవెష్టక్‌శబ్దమీమతగ్రంథములకు వర్తించును. వేదశబ్దమునకు వలెనే యీఅవెష్టక్‌శబ్దమునకుఁ గూడ జ్ఞాన మని కాని జ్ఞానదాయక మగుగ్రంథ మని కాని యర్థమై యుండును. ప్రాయికముగా నీశబ్దమునకు మూలగ్రంథ మని యర్థ మై యుండును. జండవెస్థా యనునది నిండుపేరు కాదు. అవెస్థా యనఁగా మూలగ్రంథ మనియు జం డనఁగా వ్యాఖ్యాన మనియుఁ గొందఱ యభిప్రాయము.

ఒకశతాబ్దము క్రిందటివఱకు నీప్రాచీనపారశీకదేశపుమతము, మతసిద్ధాంతములు, మనుష్యుల యాచారములు, నడవళ్లు మొదలగువానిని గుఱించి మన కున్నజ్ఞాన మల్ప మయియుండెను. అప్పటి మనకున్నజ్ఞానము గ్రీకు లేటిన్‌గ్రంథములనుండి సంపాదింపఁబడిన దగుటచేఁ దృప్తికరముగా నుండకపోయెను.

దీనినిగుఱించిన సరియయిన జ్ఞానము నొసంగు నాకరములు మన కపుడు దొరకలేదు. బైబిలులో నీమత మొకచోటఁ బేర్కొ-నఁబడెను. పారశీకదేశమును మహామ్మదీయులు జయించిన తరువాతఁ గ్రీస్తువెనుక 940 సంవత్సరములో నున్న యొక అరేబియాదేశపు గ్రంథకర్త అవెస్థాను గుఱించియు దానివ్యాఖ్యాన మగుజందును గుఱించియుఁ గొంత మట్టుకుఁ జెప్పెను. క్రీస్తుశకము పదియవ శతాబ్దమందు జీవించిన ఆల్బ్యారూని అనుచరిత్రకారుఁడు కూడ దీనినిగుఱించి పలుమాఱు వ్రాక్రుచ్చెను. దీని లిపి యెవ్వరికిఁ దెలియక పోవుటచే నీయవస్థాగ్రంథము నెవ్వరుఁ జదువలేకపోయిరి. Anquitel du Perron అను నొక ఫ్రెంచి దేశపు తరుణుఁ డీగ్రంథమును లోకమందుఁ బ్రకాశింపఁజేసి ప్రసిద్ధి గాంచెను. ఈగ్రంథసంపాదనకొఱ కితఁడు పడ్డపాట్లు వర్ణించుట కిది యస్థానము కాదు. ఆక్సుఫరడు (Oxford) పుస్తకభాండాగారములో నున్న యీగ్రంథములయొక్క-యొకవ్రాఁతప్రతిని యాదృచ్ఛికముగా నీయాంక్విటిల్ చూచుట సంభవించెను. నాటఁగోలె నెట్లయినఁ బారశీకదేశమునకుఁ గాని హిందూదేశమునకుఁ గాని పోయి యాయవెస్థామతగురువులవలన నాగ్రంథమును నేర్చుకొనవలయు నని యత్యుత్సాహము కలవాఁడై యున్నను ధనహీనుఁ డగుటచేఁ గొంతకాలము తనమనోరథము సిద్ధింపక పోయె నని సంతాపము నొందుచుండెను. అంతట 1754 సంవత్సరము నవంబరునెలలో నిండియాకుఁ బోవుచున్న ఫ్రెంచి పటాలములో బ్యాండు వాయించువానిపనిలోఁ గుదురుకొని యీయువపండితుఁడు ప్యారిస్పట్టనమునుండి బయలుదేఱెను. ఫ్రెంచిదొరతనమువా రీపండితుని సదుద్యమము నెఱింగి యాక్షణమందే యితనిని సైన్యోద్యోగమునుండి తప్పించి ఇండియాకుఁ బోవుట కగుమార్గవ్యయము నీతని కిప్పించిరి. తరువాత ననేక కష్టములు పడిపడి సూరత్పట్టనమును జేరి యచటఁ జెప్పుటకుఁ దరముగాని యాతంకములకుఁ బాల్పడి కొన కెట్టకేలకు జోరోష్టర్ మతాచార్యుల విశ్వాసమునకుఁ బాత్రుఁడై వారిదయను సంపాదించెను. వారియొద్దఁ గొంతకాలము శుశ్రూషఁజేసి నవీనపారశీకభాషను నేర్చుకొనెను. పిమ్మట నాఫ్రెంచిపండితుఁ డవెస్థాభాషను దనకు నేర్పుఁ డనియు నామతసిద్ధాంతములఁ దనకు బోధింపుఁ డనియు నాగ్రంథము వ్రాఁతప్రతి నొకటిఁ దన కిమ్మనియు నామతగురువులఁ బ్రార్థించెను. ఏడుసంవత్సరములు వారియొద్దనుండి వారునేర్పిన దానినంతయు శ్రద్ధతో నేర్చుకొని 1761 సంవత్సరములో మరల నైరోపాకుఁ బోయెను. ప్యారిస్పట్టనమునకుఁ బోకమునుపు ఆక్సుఫరడులోఁ గొన్నాళ్లుండి యచ్చట జగత్ప్ర

సిద్ధ మగు బాడ్లియన్ లయిబ్రెరీ అను (Bodleian Library) పుస్తకభాండాగార ములోఁ దాను మొదటఁ జూచిన జందుగ్రంథము వ్రాఁతప్రతితోఁ దా నిండియాలో సంపాదించిన వ్రాఁతప్రతిని సంప్రతించి యామతగురువులు తన్ను మోసపుచ్చలే దని సంతసిల్లెను.

కాని పాప మీయాంక్విటిల్ మహాశయుఁ డింతకష్టపడి లోకమందుఁ గ్రొత్తగాఁ బ్రకాశింపఁజేసిన యీప్రాచీనకాలపు గ్రంథసమితి దాని మతసిద్ధాంతము దాని తత్త్వము కొందఱవిమర్శకుల పరీక్షకు నిలువ దయ్యెను. కొంటువంటి మహాతత్త్వజ్ఞులు కొంద అందులో నేమో విశేషతత్త్వ మున్న దని యాశచేఁ బరీక్షించి కొన కేమియుఁ గానరాకుండుటవలన నైరాశ్యము నొందిరి. ఇంక మఱి కొందఱు దీని కవిత్వసరణి కుచితమయిన విలువ నిడ రైరి.

మఱికొంద ఱల్పకాలములో నాభాషను నేర్చుకొని భాషాంతరీకరణముఁ జేసిన యాంక్విటిల్ పండితుని జ్ఞానమందు సంశయము గలవా రయిరి. ఈ గ్రంథప్రామాణ్యమును గుఱించి పండితులలో వివాదములు పుట్టెను. నిజముగా నీగ్రంథము జోరోష్ట రనువాఁడు వ్రాసినది కా దనియు మఱి యెవ్వఁడో వ్రాసి వానిపేరు పెట్టె ననియుఁ గొందఱు వ్యవహరించిరి. ఇట్లీగ్రంథమును దూషించి గ్రంథకర్తను నిరుత్సాహపఱిచినవారిలో స ర్విలియమ్ జోన్సు (Sir William Jones) పండితుఁడు మొదటివాఁడు. ఇతఁడు పార్సీమతగురువులు యాంక్విటిల్‌ను మోసపుచ్చి పనికిమాలిన యొకపిచ్చిగ్రంథము నితని కిచ్చినా రని 1771 సంవత్సరములో ఫ్రెంచిభాషలో నొకయుత్తరమును వ్రాసి ప్రకటించెను. ఇంగ్లాండులో నుండు (Richardson- Sir John Chardin) అను వారిద్దఱు నీయంశమును మఱింత బలపఱిచిరి. ఫ్రెంచి దేశములో నది యకృత్రిమగ్రంథ మని సార్వజనీనముగా నొప్పుకొనఁబడినది. క్లూకర్ (Kleuker) అను నొక జర్మన్పండితుఁడు స్వదేశమం దుండు వేదాంతులకుఁ దెలియుట కొఱకు Anquetel వ్రాసిన యాంగ్లేయభాషానువాదమును జర్మనీభాషలోనికి మార్చెను. ఏఁబదిసంవత్సరములవఱకు నీయవెస్తాగ్రంథమును గుఱించిన వివాదములు శమింపలేదు. కాలక్రమమునఁ బండితు లది యకల్పితగ్రంథ మని యొప్పుకొనిరి.

పాశ్చాత్యపండితులు సంస్కృతభాషను గృషిచేసినకొలఁది నీపార్సీమతగ్రంథతత్త్వము దీనిప్రామాణ్యము పండితులలోఁ బ్రకటిత మయ్యెను. యాంక్విటి ల్పండితుఁ డీగ్రంథము నాంగ్లేయ భాషలోనికి మార్చిన తరువాత సుమారేఁబదిసంవత్సరములకు 1825 సంవత్సరమందు పాశ్చాత్యులలో సంస్కృతపం

డితు లయినవా రీగ్రంథమును గృషిచేయుట కారంభించిరి. ఈ జండు సంస్కృతభాషల కున్న యత్యంతసాదృశ్యమును బండితు లిదివఱకే కనిపెట్టిరి. 1826 సంవత్సరములో హాలెండు దేశస్థుఁ డగురాస్కు (Rask) అను గొప్పశబ్ద శాస్త్రజ్ఞుఁడు పారశీకహిందూదేశములలోఁ గొంతకాలము సంచరించి మరలి స్వదేశమునకుఁ బోవునపుడు అవెస్థాగ్రంథము వ్రాఁతప్రతిని మఱి కొన్ని పహ్లావీభాషాపుస్తకములను సంపాదించి తనతోఁ దీసికొని పోయెను. అతఁ డీయవెస్థాభాష మిక్కిలి ప్రాచీన మయిన దనియు సంస్కృతభాషకు దగ్గఱగా నున్నను నిది వేఱయిన భాష యనియు సమర్థించుచు 1826 సంవత్సరములో నొక చిన్నపుస్తకమును వ్రాసి ప్రచురించెను. ఆకాలమందే ఫ్రెంచిదేశపు సంస్కృతపండితుఁ డగుయూజైన్ బర్నఫ్ (Eugine Burnouf) అనువాఁడు అవెస్థను గృషిచేయ నారంభించెను. జండు సంస్కృతభాషలకుఁ గల సంబంధమును దెలిసికొని మూలగ్రంథమును బాగుగఁ జదివి తన కున్న సంస్కృతభాషాజ్ఞానముం బట్టి యాంక్విటిల్ వ్రాసిన యనువాదమం దున్న తప్పులఁ గని పెట్టెను. 15 వ శతాబ్దమందు వ్రాయఁబడిన సంస్కృతభాషానువాద మొక దానిని సంపాదించి బర్నఫ్ (Burnouf) పండితుఁడు యాంక్విటిల్ వ్రాసిన యర్థముల నన్నింటిని సవరించెను. అంతకు ముం దెవ్వరికి నర్థము కాకుండ నుండిపోయిన అవెస్థాగ్రంథభాగమును విశదపఱిచెను. మతగురువులు చెప్పిన యర్థముల నుపేక్షించి సంస్కృతభాషానువాదము ననుసరించి (Burnouf) పండితుఁ డర్థమును బోధింపఁగా నీగ్రంథమం దదివఱకు జనుల కున్నయప్రామాణ్యబుద్ధి నివృత్త మయ్యెను. దీనికి సమకాలమందే 1802 వత్సరములో (Grotefend, Lassen. Sir Henry Rawbinson) మొద లగువారిచేఁ గనుఁగొనఁబడిన ప్రాచీనపారశీకదేశపు శాసనముల సాక్ష్యమును బట్టి యీయవెస్థాగ్రంథము నిర్దుష్ట మయిన దనియు నకల్పిత మయిన దనియు రుజువు చేయఁబడెను. ఇట్లు బర్నాఫ్ పండితుఁడు వైచిన పునాదిపయిని Boph, Haug, Wester guard, Roth, Spiegel, Darmesteser మొదలగు వా రొక పెద్దసౌధమును నిర్మించిరి. ఈపండితు లందఱు శబ్దార్థములను వివరించుటయందు సంస్కృతభాషను గొంతమట్టుకు వాక్యార్థములను వివరించుటయందు పహ్లవీభాషానువాదమును గొంతమట్టుకు సహాయముగాఁ జేసికొని యీయవెస్థాగ్రంథమును వివరించిరి.

పూర్వ మీయవెస్థాగ్రంథ మొక పెద్దవాఙ్మయముగా నుండెను, గాని, కాలక్రమమున నిందులోఁ గొంత గ్రంథనాశము సంభవించినది. ఇపుడు

మిగిలిన గ్రంథ మల్పపరిమితి గలది యై యున్నది. అది యాఱుభాగములుగా విభజింపఁబడినది.

1. Yasna (యజ్ఞము) గాథతోఁ గూడినది.
2. Vispered.
3. Yashts.
4. Minor Texts as Nyaishes, Gahs &c.
5. Vendidad.
6. Fragments from Hadhokht &c.

ఈయాఱుభాగములలో (Yasna, Vendidad, Vispered) అనుమూఁడును దేవతాపూజనమందుఁ దత్ప్రార్థనయందు నుపయోగింపఁబడును. ఈ యవస్థాగ్రంథము స్తోత్రరూప మయినది గాని తత్త్వమును (Philosophy) బోధించు శాస్త్రము కాదు.

అవెస్థామతము.

దీనికి జరదుష్ట్రమత మని పేరు. ఇది క్రైస్తుమతము, బౌద్ధమతము, మహమ్మదీయమతము మొదలగు సుప్రసిద్ధమతములతో సమాన మయినది. ఈమత మందు మంచి యనియు (Good) చెడు గనియు (Evil) రెండు తత్త్వములు కలవు. ఈరెండును సృష్టిమొదలుకొని లోకమం దున్నవి. స్వతంత్రకర్త యగుచేతనుఁడు సద్వృత్తి సౌశీల్యములు గలవాఁడై మంచియొక్క బలముచేఁ జెడుగును జయించును. వీరిలో నీశ్వరునకు "అహురామజ్దా" అని పేరు. హిందువులకు శనిగ్రహమువలె నీమతమందు "అంగ్రమన్యు (అంగారమన్యువు) అను నొకపిశాచము కలదు. వీఁ డెల్లపుడు దైవము చేసినసృష్టిని బాధించును. అహురామజ్దా కాఱుగురు దేవతలు సహాయులు కలరు. జోరోష్టర్ పారశీకులకు బోధించిన మత మిది.

7. అవెస్థా సంస్కృతభాషలకుఁ గలసంబంధము.

ఈయవెస్థాభాష—ఇందూజర్మానిక్భాషాకుటుంబములోనిది యగు ఇరేనియన్ శాఖలోనిది. ఈ యిరేనియన్ శాఖ రెండుభాగములుగా నున్నది. ప్రాచీన పారశీకదేశపు శాసనములతోఁ గూడిన యీయవస్థాభాష ప్రాచీనభాగములోనిది. నూతనపారశికభాష కురుడిష్, బెలూచి, ఘల్చా మొదలగుభాషలు నవీనభాగములోనివి. అవెస్థలో రెం డవాంతరభాష లున్నవి. వానిలో మొదటిది గాథాభాష. ఇది మిక్కిలి ప్రాచీనము. రెండవది అవెస్థ. ఇది నవీనభాష. ఈభాషలోనే మూఁడుసంతులమట్టు కీయవెస్థాగ్రంథము వ్రాయఁబడినది. ఋగ్వేదభాషకు లౌకికసంస్కృతభాషకు నెంత తారతమ్యము కలదో

గాథాభాషకు అవెస్థాభాషకు సంతతారతమ్యము కలదు. ఈయవెస్థాభాష సంస్కృతమునకు మిక్కిలి దగ్గఱది.

ఏసంస్కృతపదము నైన నవెస్థాపదముగాను నేయవెస్థాపదము నైన సంస్కృతపదముగాను మార్పవచ్చును. ఉదా:—

అవెస్థా. తమ్ అవమెన్తం యజతం సూరం దామోహూ సవిస్తమ్ మిత్రమ్ యజైజోత్రాభ్యో,

సంస్కృతము. తం అమవన్తం యజతం శూరం ధామ సుశవిష్టం మిత్రం యజైహోత్రాభ్యః.

అవెస్థాభాషాస్వరవివృతి (Phonology)

1. అవెస్థాభాషకు సంస్కృతమునకు అచ్చు లొక్కటియే.

అ, ఇ, ఉ హ్రస్వాచ్చులు ఆ, ఈ, ఊ దీర్ఘాచ్చులు.

అవెస్థా.	సంస్కృతము.
అ - అస్తి	అస్తి.
ఆ - వాతైస్	వాతైస్.
ఇ - హించైతి	సించతి.
ఈ - హీర	హీర.
ఉ - ఉత	ఉత.
ఊ - భూమిమ్	భూమిమ్.

2. కొన్నిచోట్ల నవెస్థలో అకారమునకు సంస్కృతములో ఆకారము కనఁబడును.

అవ - బజిన - సం॥ భాజన.

3. మఱి కొన్నిచోట్ల ఆకారమునకు అకారము వచ్చును.

అవ - యతారో - సం॥ యతరస్.

4. అవెస్థలో ఈ, ఊల స్థానమందు సంస్కృతములో ఇ, ఉ లు కానవచ్చును.

అవ - వీస్పం = సం. విశ్వం.

అవ - వీతస్తిం = సం. వితస్తిం.

అవ - ద్రూతం = సం. ద్రుతం.

అవ - శ్రూతం = సం. శ్రుతం.

5. అవెస్థాలో ఇ ఉల స్థానమందు సంస్కృతములో ఈ ఊలు కానవచ్చుచున్నవి.

అవ - ఐనికం = సం. అనీకం.

అవ - ఇశానం = సం. ఈశానం.

అవ - తనునమ్ = సం. తనూనామ్.

6. అవెస్థలోఁ బదస్థము లగు ఇ ఉలు పదాంతమందు మకారము ముందఱ దీర్ఘములగును.

అవ - పైతీమ్ = సం. పతిమ్.

అవ - దాహీమ్ = సం. ధాసిమ్.

అవ - తాయూమ్ = సం. తాయుమ్.

7. ఏకాక్షరశబ్దములలోఁ దప్పక దీర్ఘాచ్చు లుండును.

అవ - నీ = సం. ని.

అవ - జీ = సం. హి.

అవ - ప్రా = సం - ప్ర.

8. అనేకాక్షరశబ్దములలో ఓకారము తప్పఁ దక్కినపదాంతాచ్చు లన్నియు హ్రస్వము లగును.

అవ - హేన = సం - సేనా.

అవ - పర = సం - పరా.

అవ - నైరి = సం - నారీ.

9. అవెస్థలో యకారము తరువాత వచ్చు ఎకారము - సంస్కృతములో అ ఆ ల వలెఁ బలుకును.

అవ - రోచయేతి = సం - రోచయతి.

అవ - అయెని = సం - అయాని.

అవ - అస్నె = సం = యజ్ఞె.

10. అవెస్థలో ఓష్ఠ్యములగు ఉ ఊ ఓలకు ముందు వచ్చు ఓకారము సంస్కృతములో అ ఆ లవలెఁ బలుకును.

అవ - దామోహు = సం - ధామసు.

అవ - ఓహోహ్వంతం = సం. ఓజస్వంతం.

11. అవెస్థలో "అరే" అనునది సంస్కృతములో ఋకారమునకు సరిగా నుండును.

అవ - అనరేతైః = సం - అనృతైః.

అవ - వరేషమ్ = వృషమ్.

12. సంస్కృతమందువలె నీభాషలోఁ గూడ సవర్ణసంధి, యణాదేశసంధి, వృద్ధి, గుణము మొదలగునవి కలవు.

హల్లులు.

13. అవెస్థలో చజలు తప్పఁ దక్కిన తాలవ్యములు, మూర్ధన్యములు, వత్తక్షరములు (Aspirates) లేవు. అనునాసికవర్ణము లన్నియు నొకటియే. సంస్కృతమందుకంటె దీనిలో నూష్మములు (Sibilants) హెచ్చుగా నున్నవి. లకారము లేదు. దీనికిబదులుగా రేఫము వాడుకచేయఁబడును.

అవెస్థా	సంస్కృతము.	అవెస్థా.	సంస్కృతము.
క - -	క	కతరో -	కతరస్
క - -	ఘ	జంగం -	జంఘాం
ఖ - -	ఖ	ఖరం -	ఖరం
చ - -	చ	చరైతి -	చరతి
జ - -	జ	జ్వంతం -	జీవన్తం
జ - -	హ	జన్తారం -	హన్తారం
త - -	త	తాపయేతి-	తాపయతి
ప - -	ప	ప్రోక్తో -	ప్రోక్తస్
ద - -	ద	యదా -	యదా
య - -	య	యస్నం -	యజ్ఞం
వ - -	వ	వాతో -	వాతస్
ర - -	ర	నరమ్ -	నరమ్
బ - -	భ	బూమిం -	భూమిం

14. పదాదియం దున్నక, చ, త, న, ప, ల ముందఱ నున్నసకారము సకారముగానే యుండును గాని హకారముగా మాఱదు.

అవస్థా.	సంస్కృతము.	అవస్థా.	సంస్కృతము.
స - - -	స	స్కంబం - -	స్కంబం
		స్చింధయేతి - -	ఛింధయతి
		స్తోతారం - -	స్తోతారం
		వస్తే - - -	వస్తే
		స్పెర్దాని - -	స్పర్ధాని
		స్నైయేత - -	స్నైయేత

15. పదాదియం దున్నసకారము తప్పక హాకార మగును. ఉ. సప్త = హాప్త, సోమ = హోమ.

16. సంస్కృతమందువలె నీభాషలోఁ గూడ నామవాచకములకు, విశేషణములకు, సర్వనామములకు విభక్తు లున్నవి. ఏక, ద్వి, బహువచనములు, సంబోధనతో నెనిమిది విభక్తులు, మూఁడు లింగములు కలవు. దీనిలోఁ గొన్నిపదములు సంస్కృతపదములకంటె భిన్నలింగములు కలవిగాఁ గానవచ్చుచున్నవి. వాక్, జంగ, (జంఘా) తరస్న (తృష్ణా)శబ్దములు పుంలింగములు.

17. అజంతము లనియు హలంతము లనియు నీభాషతో శబ్దములు రెండువిధములు గా నున్నవి. కొన్నివిశేషణములకుఁ తరతమప్రత్యయములు, మఱికొన్నింటికి ఈయస్, ఇష్ఠ ప్రత్యయములును చేర్పఁబడును.

ఉ - మజ్ - మజ్యః - మజిష్ఠ. ఆసు - ఆస్యః - ఆసిష్ఠ.

తరతమప్రత్యయములు.

1. బేషజ్య - బేషజ్యోతర - జేషజ్యోతమ.
2. హుయస్త - హుయస్తతర - హుయస్తతమ.

18. ఈభాషలోని సంఖ్యావాచకములు రూపమందుఁ గాని వాడుకయందుఁ గాని సంస్కృతసంఖ్యావాచకములకంటె నించుకంతయు భేదము లేనివి.

అవస్థా.	సంస్కృతము.	అవస్థా.	సంస్కృతము.
ఏవ - -	ఏక	వీశతి - -	వింశతి
ద్వ - -	ద్వి	ద్రిశత్ -	త్రింశత్
థ్రి - -	త్రి	చద్వారింశత్ -	చత్వారింశత్
చద్వర్ - -	చతుర్	పంచాశత్ -	పంచాశత్
పంచ - -	పంచ	క్షువష్ఠి - -	షష్టి
క్షువస్ - -	షష్	హాప్తతి - -	సప్తతి
హాప్త - -	సప్త	అష్టైతి - -	అశీతి
నవ - -	నవ	నవైతి - -	నవతి
దశ - -	దశ	శత - -	శత

19. సర్వనామములు.

ఈభాషలో సర్వనామములు సంస్కృతసర్వనామములకు సరిగా నుండును. అస్మద్ యుష్మద్, శబ్దములకు లింగవివక్ష లేదు. యత్, తత్, అఃన్,

కిమ్ మొదలగువానికి మూఁడులింగము లున్నవి. అస్మచ్ఛబ్దమునకు ద్వివచన రూపములు లేవు. యుష్మచ్ఛబ్దమునకు షష్ఠీవిభక్తియందే కాని తక్కిన విభక్తుల యందు ద్వివచనరూపములు లేవు.

అస్మచ్ఛబ్దము.

	ఏకవచనము.		బహువచనము.	
	అవస్థా.	సంస్కృతము.	అవస్థా.	సంస్కృతము.
ప్ర.	అజెం	(అహం)	వయెమ్	(వయమ్)
ద్వి.	మం - మా	మాం మా.	అహ్మ నో	(అస్మాన్) (నః)
చ.	మవోయ	(మే)	మహ్యాం అహ్మాభ్య	మే నో
పం.	మత్	(మత్)	అహ్మత్	
ష.	మన	మే.	అహ్మాకం అస్మాకం	నో నః

ఈశబ్దమునకు తృతీయాసప్తమీవిభక్తులలో రూపములు లేవు.

యుష్మచ్ఛబ్దము.

ప్ర.	తుం	తు (త్వం)	యూజం	యూయం
ద్వి.	(ద్వాం (త్వాం	ద్వా) త్వా)	నో	(వః)
తృ.	ద్వయా	త్వయా	(తృతీయాబహువచనము లేదు.)	
చ.	తైభ్యం తుభ్యం	తే తె	యుష్మాయో యుష్మభ్యం	వో వః
పం.	ద్వత్	త్వత్	యుష్మత్	యుష్మత్
ష.	తవ తవ	తే తే	యువాకం — యుష్మాకం యుష్మాకం	వో వః

దీనికి సప్తమీవిభక్తిరూపములు లేవు.

20. ణిజన్తము.

సంస్కృతమందువలె దీనిలోఁ గూడ లట్, లజ్, లోట్, విధిలిజ్, లిట్, లుజ్, మొదలగు లకారము లన్నియుఁ గలవు. ఇవిగాక నామధాతువులు, ణిజన్తము, సన్నంతము, యజ్లుగంతము, భావప్రత్యయాంతములు, ణము లంతములు, తుమున్నంతరూపములు, నిష్టాప్రత్యయాన్తరూపములు కలవు. పం

స్కృతవ్యాకరణపు రీతి నవలంబించినయెడల నీయవెస్థాభాషలోని ధాతువుల నన్నింటిని బదితరగతులుగా విభజింపవచ్చును. వీనిలో అకారాంతధాత్వం గము గలధాతువులు నాలుగు తరగతు లొకవర్గము, అకారము చేర్పఁబడక హలంతము లగుధాతువు లయిదు తరగతులు మఱియొకవర్గముగాను మరల విభజింపఁబడినవి. మొదటివర్గములోని ధాతువులకు వికరణప్రత్యయ మగు అకారము చేర్చినపుడు ధాత్వంతమందున్న యచ్చునకు గుణము వచ్చును. (గుణ మనఁగా ఇకారము ఏకారముగాను, ఉకారము ఓకారముగాను ఋకారము అర్‌గాను మాఱుట.)

I. 1. భ్వాది. ఉ. భవతి.

2. తుదాది. ఇందులో అకారము చేర్పఁబడినను గుణము రాదు.
ఉ. "ద్రుజ్. ద్రుజైతి.

3. దివాది. దీనిలో యకారము వికరణప్రత్యయము. నస్-నస్యేతి.

4. చురాది. దీనిలో ధాతువులకు "అయ" అనునది చేర్పఁబడును.
ఉ. రుచ్—రోచయేతి.

II. 1. అదాది. (రెండవవర్గములో మొదటిది యిందులో వికరణప్రత్యయము (శప్) లోపించును.
ఉ. జన్—జన్తి (హన్తి.)

2. జుహోత్యాది. (ఇందులో ధాత్వక్షర మావృత్త మగును.
ఉ. దా—దదాతి.

3. రుధాది. ఇందులో ధాతుమధ్యమందు నకారము చొరఁబడును.
ఉ. రిచ్—రిణక్తి.

4. స్వాది. ఇందులో "ను" ధాతువునకుఁ జేర్పఁబడును.
ఉ. ను—సునోతి.

5. తనాది. ధాతువునకు—"ఉ" చేర్పఁబడును.
ఉ. ఆప్—ఆప్నోతి. ఆప్వంతే.

6. క్ర్యాది. ఇందులో ధాతువునకు "నా" చేర్పఁబడును.
ఉ. గరు—గరునైతి (గృహ్ణాతి.)

సంస్కృతధాతువులలో లేని వైచిత్రి యొకటి అవెస్థాధాతువులలో నున్నది. అ దెద్ది యనఁగా; ఒకధాతువునకే స్వవికరణానుసారముగాఁ గొన్ని రూపములు, పరవికరణానుసారముగాఁ గొన్నిరూపములు కలుగును.

భర్ ధాతువు (లట్) పరస్మైపది.

	ఏకవచనము.	ద్వివచనము	బహువచనము.
ప్ర.	బరైతి	బరతో	బరెన్తి.
మ.	బరహి		బరథ.
ఉ.	బరామి		బరామహి.

ఆత్మనేపదరూపములు.

ఉ.	బరే	బరమైడె.
మ.	బరహి	బరోయిధ్వే.
ప్ర.	బరైతె	బరెన్తె.

లఙ్.

ఉ.	బరెమ్	బరావ	బరామ
	అభరః	అభరావ	అభరామ
మ.	బరో		బరత
	అభరః		అభరత
ప్ర.	బరత్		బరెన్
	అభరత్		అభరన్

1. యఙ్లుగన్తరూపములు.

అవస్థా.		సంస్కృతము.
చర్	చర్కరే	చర్కృ
దర్	దదరే	దదర్
దిశ్	దేదిశ్	దేదేశ్

2. క్తప్రత్యయాంతములు.

అవస్థా.		సంస్కృతము.
పా	పాత	పాత
గరెఁ	గరెప్త	గృభీత
దృజ్	దృక్త	దృగ్ధ.

3. నకారమకారము లంతమందుఁ గలధాతువులకు క్తప్రత్యయము చేర్చినపు డావర్ణములు లోపింపవు.

ఉ. కన్ (ఖన్) కన్త-ఖాత, గ్రమ్-గ్రన్త.

4. కొన్నిస్థలములలో నీతకారము చేర్చినపుడు ధాత్వంతోకారము దీర్ఘము వచ్చును. ఉ-అ॥ శ్రు-శ్రూత. సం॥ శ్రుత. అవ॥ద్రు-ద్రూత. సం॥ద్రు

5. తుమున్నంతరూపములు వేదభాషలోనివియే. ఉ-దరద్యై-శ్రయెద్యై. తయే - అనుమతయే. ఐ - జన్యై.

6. క్తప్రత్యయతకారము సంస్కృతభాషలోవలె నీభాషలోఁ దఱచు నకారముగా మాఱదు. మాఱినరూపము లరుదు. ఉ-పర్-పరణ=పూర్ణ.

7. క్త్వాప్రత్యయాంతరూపములు. ఉ-జన్-జద్వా (హాత్వా)

8. అవ్యయములు.

అవస్థా.	సంస్కృతము.	అవస్థా.	సంస్కృతము.
అవితో - -	అభితః	దక్షిణం - -	దక్షిణేన
హాద్రా - -	సత్రా	నూ - -	నూ
ఇదు - -	ఇహ	మంక్షు - -	మంక్షు
కుద్ర - -	కుత్ర	పశ్చాతా - -	పశ్చాత్
యదా - -	యదా	మా - -	మా
యథా - -	యథా	క్వ - -	క్వ
అథ - -	అథ	బాడా - -	బాఢం
హాకృత్ - -	సకృత్	ఏవ - -	ఏవ
యావత - -	యావతా		

9. ఉపసర్గలు.

అవస్థా.	గ్రీకు.	సంస్కృతము.
అపి - - - -	అపి - - -	అపి
అవి - - - -	- - - -	అభి
అన - - - -	అన - - -	
అను - - - -	- - - -	అను
అప్ - - - -	అప్ - -	అప
అంతర్.	(Latin) ఇంటర్.	అంతర్
అరమ్ - - - -	- - - -	అరమ్
ఉప - - - -	- - - -	ఉప

అవస్థా.	గ్రీకు.	సంస్కృతము.
ఉపరి - - -	ఉపెర్ - -	ఉపరి
పైరి - - -	- - - - -	పరి
తరో - - -	- - - - -	తిరస్
పరో - - -	పరస్ - -	పరా

10. వేదభాషయందువలె నీభాషలోఁ గూడ నుపసర్గలు ధాతువులకు వ్యవహితము లయి యుండును. ఉ॥ అప-హచ-అజహింభ్యో-మిత్ర-బరోయిస్ (ఓమిత్రుఁడా మమ్ముల నాపదలనుండి పైకిఁ దీసికొని పొమ్ము.) అనువాక్యమందు "బరోయిస్" అనుక్రియకు "అప" అను నుపసర్గ ముం దుండక దూరముగా నున్నది. అప - బరోయిస్ అని యుండవలయును.

11. కొన్నిచోటుల ధాతువున కుపసర్గ దూరముగా నున్నయెడల మరల నాయుపసర్గ క్రియతోఁ గలిపి చెప్పఁబడును.

ఉ. హం - ఇదాసేతం - హం - బరాయస్ ఈవాక్యములో మొదటఁ జెప్పఁబడిన హం అను నుపసర్గ - "బరాయస్" అనుక్రియతోఁ గలిపి మరలఁ జెప్పఁబడినది.

12. కృదంతరూపములు.

అవ-అ=సం॥ అ. ఈ "అ" అనుకృత్ప్రత్యయము ధాతువులకుఁ జేర్చుట వలన విశేషణములు, క్రియాజన్యనామవాచకములు (Verbal nouns) కర్తృవాచకశబ్దము (agent) పుట్టును.

అ.		అన.	
అవస్థా.	సంస్కృతము.	అవస్థా.	సంస్కృతము.
వాజ	వాజ	బాజన	భాజన
మేగ	మేఘ	హాంజమన	సంగమన
గోస (ear)	ఘోష	రోచన	రోచన
అమ	అమ	ఆన	
ఉక్షన్	ఉక్షన్	ఈశాన,	యజాన
తషన్	తక్షన్	ఈ	
మసన్	మహాన్	దేవీ	మతీ

తర్
వాతర్ - జోతర్
తి
అనుమతి - స్తుతి - గతి.
తు
సేతు - క్రతు - పితు (food)
త్ర
పుత్ర - వస్త్ర - ఉష్ట్ర

మన్
అశ్మన్ - నామన్
ర
వజ్ర - శుక్ర

13. తద్ధితప్రత్యయములు.

(ఇన్) మత్వర్థీయప్రత్యయము.

ఉ. ద్రుజిన్ - పరనిన్ (పర్ణిన్)
క. పశుక, దాహీక, ద్రప్సక, నైరిక, అష్మాక (అస్మాక)
త్య - పాశ్చాత్య.
మ - అపమ - ప్రథమ.
మన్ - అర్యమన్.
మన్త్ - క్రతుమన్త - మదుమన్త.
ర - అదర (అధర) అపర.
వన్ - ఆద్రవన్ (అధర్వన్.)
వన - ధన్వన - ఆఫ్రివన.
వన్త్ - అమవన్త్ - పుద్రవన్త్.

14. సమాసము.

1. విశేష్యమునకు విశేష్యముతోను
2. విశేషణమునకు విశేషణముతోను
3. విశేష్యమున కవ్యయముతోను సమాసము కలుగును. ఉదాహరణము.

1. రెండువిశేష్యములకు - వీస్పతి - విస్పతి.
2. రెండువిశేషణములకు - విస్పోచాన్య.
3. విశేష్యము - అవ్యయము - హ్వాస్ప.
4. విశేష్యము - విశేషణము - దరజోబాజు (దీర్ఘబాహు.)
5. విశేష్యము - ధాతువు - రథేష్ఠర్ - రథష్ఠ.

15. కొన్నిచోట్ల సమాసములలోఁ గలిగిన వర్ణలోపముచే సంధి యగును. ఉ. ఔరుపాస్ప (ఔరువ + అస్ప) మజ్డోక్త (మజ్డ + ఉక్త)

16. కొన్నిట సమాసపదమధ్యమందు విఱుపు గలుగును.

ఉ. ఆసు - అస్ప (ఆశ్వశ్వ) చిత్రా - అవః (చిత్రవః)

17. సమాసములో హల్సంధి తఱచుగాఁ గలుగును. ఉ - దుష్కరేత (దుష్కృత) దుజుక్త (దురుక్త)

18. సంస్కృతమందువలె నీభాషలో సమాసమం దుండెడు పదములకుఁ బరస్పరసంబంధము దృఢముగా నుండదు. సమాసములో మొదటిశబ్దమునకు విభక్తి లోపింపక ప్రథమైకవచనరూపముతో నుండును.

ఉ. హజారాగోనా (సహస్రఘోషః) (వెయ్యిచెవులు గలవాఁడు) ఇచట హజారా శబ్దము ప్రథమైకవచనము. దీనికి విభక్తి లోపింపలేదు.

19. సమాసవిభాగము.

1 ద్వంద్వసమాసము 2 తత్పురుష 3 బహువ్రీహి. 4 కర్మధారయము 5 ప్రాదిసమాసము నని యీభాషలో సమాసము లయిదువిధములు. సంస్కృతములో ద్వంద్వసమాసాంతమందు ద్వివచన ముండును. ఉ. రామలక్ష్మణౌ, ఈభాషలో నట్లు కాదు. సమాసములో నున్నప్రతిశబ్దము ద్వివచనములో నుండును. ఉ. పసుబ్య, వీరేబ్య (పశుభ్యాం వీరాభ్యాం) అపా ఉర్వైరా (Water of trees)ఘాయూదోవ్వైరస్తా (the keeper and judge.)

20. తత్పురుష.

ఇది సంస్కృతతుల్యమే. ఉ. మిద్రోద్రుజ్ (మిత్రద్రుహ్.) ద్వితీయా తత్పురుష - అహురదాతా (తృతీయ - తత్పురుష) దామిదాతా (చతుర్థీతత్పురుష) అజోబుజె (పంచమి తత్పురుష) విస్పతి (షష్ఠీతత్పురుష.) జమరేగూజ్ (సప్తమీతత్పురుష.)

21. కర్మధారయము.

ఇది విశేషణవిశేష్యములతోఁ గూడియుండును. ఉ. విస్పచామ్య (all brilliant) అర్హ్నాక్త (right spoken) ఉష్ట్రదేను (she camel)

22. బహువ్రీహి. దరేజోబాజు (దీర్ఘబాహుః)

23. ద్విగుసమాసము. నవక్షపర (nine nights.) త్రిపాద (త్రిపాద)

24. ప్రాదిసమాసము. పైత్యాపమ్ (against the current.)

25. సంధి - ఈభాషలోఁ బదసంధి వాక్యసంధి యని సంధి రెండువిధములు.

1. పదసంధి - ప్రేష్యేతి, ఉపేత.

2. సమాసములయందుఁ దప్ప అవెస్థలో సాధారణముగా వాక్యగత పదములకు సంధి యుండదు. ఉ. నీ అమమ్. ఏపి ఇమమ్.

8. వేదభాషాలక్షణము.

వేదసంస్కృతమందుఁగూడఁ బ్రాచీనభాష యనియు నవీనభాష యనియు రెండుతరగతులు గలవు. వేదసంహితలలో నుండుమంత్రభాగము ప్రాచీనమయినది. ఈసంహితలలో ఋగ్వేదసంహిత ముఖ్యతమము ప్రాచీనతమము. వేదభాషాప్రాచీనత యిందులోఁ గానవగును. గద్యరూపముగా నున్న బ్రాహ్మణముల భాష నవీనమయినది. వానిభాషాస్వభావమును బట్టి విమర్శింపఁగా వానిలో మిక్కిలి ప్రాచీనము లనివ్యవహరింపఁబడుచున్నవి కూడ నవీనములగు కొన్నిసంహితాభాగములకంటె వెనుక వ్రాయఁబడినవి గా నూహింపఁబడినవి. ఆబ్రాహ్మణములలోని సంస్కృతభాష యించుమించుగాఁ గావ్యనాటకాదులయం దుండు లౌకికభాషతో సమానముగా నుండును. అయినను వానిలో లౌకికసంస్కృతమందు వాడుకచేయఁబడని లేట్ప్రయోగములు (Vedic Subjunctive) అథ్యైన్ కథ్యైన్ మొదలగు తుమున్నంతరూపములు, మఱికొన్ని ఛాందసప్రయోగములు కానవచ్చుచున్నవి. అయినను మంత్రభాగముకంటె నీబ్రాహ్మణములు గొంతమట్టుకు సులభముగా నర్థమగును. ఈబ్రాహ్మణముల కనుబంధరూపము లయియున్న ఆరణ్యకములభాష ఉపనిషత్తులభాష లౌకికసంస్కృతముతో నభిన్నమయిన షడ్దర్శనీసూత్రముల భాషగా మాఱినది.

ఋగ్వేదభాష యితరవేదసంహితల భాషకంటె మిక్కిలి ప్రాచీనమయినది. వ్యాఖ్యానము లేకుండిన నెట్టివారికి నర్థము కాదు. ఋగ్వేదసంహితలోని మంత్రములే కొంత మార్పు నొంది యితరవేదసంహితలలోఁ బఠింపఁబడుచున్నవి.

ఋ. వే. 1-11-5. త్వం బలస్య గోమతోऽపావర ద్రివో బలమ్.

తై. సం. 2-1-5-1. ఇంద్రో బలస్య బిల మపోర్ణోత్.

ఋ. వే. 1-52-4 ఆ. యం. పృణంతి తివిసద్మ బర్హిషః సముద్రం నను భ్యః స్వా అభిష్టయః.

తై. సం. 4-6-2-6 సముద్రాయ వయునాయ సింధూనాం పతయే నమః.

ఋ. వే 1-110-7 అభరతం శిశుతం వజ్రబాహూ అస్మాన్ ఇంద్రాగ్నీ అవతంశచీభిః। ఇమేను తే రశ్మయ స్సూర్యస్య యేభి స్సపిత్వం పితరో న ఆసన్.

తై. బ్రా. 2-1-2-7. అగ్నిం వా వాదిత్య స్సాయం ప్రవిశతి తస్మా దగ్ని ర్దూరా న్నక్తం దదృశే.

కావున నిట్టిప్రాచీనతమ మగుఋగ్వేదభాష కిచటఁ గొంత లక్షణము చెప్పుట యావశ్యకము.

1. వేదభాషకు వర్ణము లేఁబదిరెండు వానిలో నచ్చులు పదుమూఁడు. హల్లులు ముప్పదితొమ్మిది.

అచ్చులు:—అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఎ, ఐ, ఓ, ఔ.

హల్లులు:—1. క ఖ గ ఘ ఙ (కంఠ్యములు)

2. చ ఛ జ ఝ ఞ (తాలవ్యములు)

3. ట ఠ డ ఢ ణ (మూర్ధన్యములు)

4. త థ ద ధ న (దంత్యములు)

5. ప ఫ బ భ మ (ఓష్ఠ్యములు)

6. య ర ల వ (అంతస్థలు)

7. శ ష స హ (ఊష్మములు)

2. రెం డచ్చులమధ్యను డకారముగా మాఱెడు ళకార మొకటి, ఢకారముగామాఱుళ్హ కారము మఱియొకటి. రెం డక్షరము లీభాషలో నధికముగా నున్నవి. ఉ. ళ-ఈళే-ఈడే; ళ్హ-మీళ్హుషే-మీఢుషే.

అనుస్వారము, విసర్జనీయము, జిహ్వామూలీయము, ఉపధ్మానీయము, దీనిలోఁగూడ నున్నవి.

3. ఈభాషలోని కొన్నిహ్రస్వాచ్చులు, దీర్ఘాచ్చులు, ఘోషవదనునాసికములు (voiced nasals) ఆంగ్లేయభాషలో Z (జడ్) తో సమానమయిన స్వరము గలవర్ణములు లోపించినవానికి బదులుగా మఱికొన్ని వాడుక చేయఁబడుచున్నవి. ఈమార్పులు అవెస్థాభాషకుఁ గూడ సమానమే. ఈ Z అక్షరము లోపించిన జాడ తెలియకుండ రెండుధాతువులలో లోపించినది.

1. ఆసఉపవేశనే (అదాది) ఆధ్వమ్. లోణ్మధ్యమపురుషబహువచనము)

2. శాస్ (అదాది) శాధి. (లోణ్మధ్యమపురుషైకవచనము)

3. ఏధి (అసభువి-అదాది) లోణ్మధ్యమపురుషైకవచనము.

ఈ z కు అకారము ముం దున్నపుడు అజ్ (az)అని యుండును. ఈ అజ్ కు ఆదేశముగా వచ్చిన ఏకారముచే దీనిలోపము తెలియఁజేయఁబడు చున్నది. ఇచట "అజ్ధి" యను దానికి "ఏధి" 'అను రూపము వచ్చినది అట్లే జుహోత్యాది ధాతు వగు "దాదానే" యనుధాతువునకు లోణ్మధ్యను పురుషైకవచనమందు "దజ్ధి" యని యగుటకు బదులుగా "దేహి" యను రూప మయినది.

4. ఒకపదములో నొకవర్ణము వరుసగా రెండుమార్లు వచ్చినయెడల వానిలో నొకవర్ణము తఱచుగా లోపించును.

ఉ. తువీరవవాన్ = తువీరవ; మధు ధుఘ = మధూఘ.

శీర్ష-శక్తి = శీర్ష_క్తి (Head-ache) దీని కాంగ్లేయశాబ్దికులు "Haplology" అని పే రిడిరి.

5. ఒకహల్వర్ణము రేఫతోఁ గాని యనునాసికవర్ణముతోఁ గాని కలిసి యున్నపుడు ఛందస్సు (Metre) సరిగా నడచుట కారెండక్షులములమధ్య నొక హ్రస్వ ముచ్చరింపఁబడును. ఉ- ఇంద్ర = ఇందర, యజ్ఞ = యజన, గ్నా = గనా (స్త్రీ) దీనికి ప్రాతిశాఖ్యలో "స్వరభక్తి" యని పేరు.

6. అరుదుగా నొకటిరెండుచోట్లఁ బదాదియందున్న (initial) అకారము లోపించును. ఇట్టి యకారలోపము చరిత్రకాలమునకు ముందటిది యని (Pre-historical) పాశ్చాత్యపండితులయభిప్రాయము.

ఉ. విః (పక్షి) Latin భాషలో (a-vis) సన్తి = అ - సన్తి - ఇట్టివర్ణ నాశము లౌకికసంస్కృతములోఁ గూడఁ గొన్నిచోట్లఁ గానవచ్చుచున్నది.

ఉ. అ - వతంస - వతంస, అ - పిధాన - పిధాన -

7. సంహితలోఁ దఱచుగాఁ బదమధ్యమందు విఱుపు (Hiatus) వచ్చును

ఉ. పాన్తి = పా + అన్తి, జ్యేష్ఠ = జ్యఇష్ఠ ఐచ్ఛన్ = ఆఇచ్ఛన్.

8. కొన్నిస్థలములయందు సమాసమందున్న ప్రథమపదముయొక్క యం త్యాచ్చు లోపించును. ఉ. అను + వర్తిష్యే = అన్వ_ర్తిష్యే, చారు + వదన = చార్వదన. తిల + పింజ = తిల్పింజ.

సంధి (Euphonic combination)

9. బాహ్యసంధి యనియు నాభ్యంతరసంధి యనియు నీవేదభాషలో సంధి రెండువిధములు. ఈరెండుసంధులు స్వరనియమము మూలముగాఁ జేసి

కొని పుట్టినను నీరెండింటికిఁ గొంచెము భేదముకలదు. దీనిలో మొదటిది (బాహ్యసంధి) పదముల కాద్యంతములయం దుండు నక్షరములకు మార్పులను గలుగఁ జేయును.

ఉ. త్వా + అగ్నే = త్వాగ్నే, వి + ఇదమ్ = వీదమ్, సు + ఉక్తమ్ = సూక్తమ్.

10. రెండవది (అభ్యంతరసంధి ధాతువులకు నామవాచకములకుఁ బ్రత్యయములు చేర్చునపు డక్షరములకుఁ గలుగుమార్పులను జెప్పును. ఉ. లభ్ + స్య + తే = లప్స్యతే. అ + దోహ్ + త్ = అధోక్ - రభ్ + త = రబ్ధ బుణధ్ + తి = బుణద్ధి.

లౌకికభాషలోవలె నిందులోఁగూడ సవర్ణసంధి, యణాదేశసంధి,, గుణ సంధి, విసర్గసంధి. ప్రగృహ్యసంధి మొదలగునవి కలవు.

విభక్తిప్రత్యయములు.

	ఏకవచనము.			ద్వివచనము.			బహువచనము.		
	స్త్రీ.	పుం.	నపుం.	స్త్రీ.	పుం.	నపుం.	స్త్రీ.	పుం.	నపుం.
ప్ర.	స్	స్	,,	ఔ	ఔ	ఈ	అస్	అస్	ఇ
ద్వి.	అమ్	అమ్	,,	ఔ	ఔ	ఈ	అస్	అస్	ఇ
తృ.	ఆ	ఆ	,,	భ్యాం	భ్యాం		భిస్	భిస్	,,
చ.	ఎ	ఎ	,,	భ్యాం	భ్యాం		భ్యస్	భ్యస్	,,
పం.	అస్	అస్	,,	భ్యాం	భ్యాం		భ్యస్	భ్యస్	,,
ష.	అస్	అస్	,,	ఓస్	ఓస్		ఆమ్	ఆమ్	,,
స.	ఇ	ఇ	,,	ఓస్	ఓస్		సు	సు	,,

11. అకారాంతపుంలింగశబ్దములకు ఆకారాంతస్త్రీలింగశబ్దములకుఁ దృతీయైకవచనములో నాకారము వచ్చును. ఉ. యజ్ఞేన - యజ్ఞా. మనీషయా - మనీషా.

12. ఏన యనుప్రత్యయములో నున్ననకారమునకుఁ దఱచుగా దీర్ఘము వచ్చును.

ఉ. బ్రహ్మాకృతా మారుతేనా గుణేన (111-32-2)
దశరాత్రీ రశివేనానవద్యాసబనద్ధం (1-116-24)

13. మన్ ప్రత్యయాంతము లగుశబ్దములలో మన్ప్రత్యయమందలి యచ్చొకప్పుడు లోపింపదు. లోపించినపుడు మకారముగాని నకారముగాని లోపించును. ఉ. భూమనా - భూనా, ద్రాఘ్మనా - ద్రాఘ్నా - మహిమ్నా - మహినా - లౌకికసంస్కృతములో నీశబ్దమునకు భూమ్నా - ద్రాఘిమ్నా - మహిమ్నా యనిరూపములు.

14. ఇకారాంతశబ్దములకు సప్తమ్యేకవచనమందు ఔ, గాక యరుదుగా ఆ కూడ వచ్చును. ఉ. అగ్నా-అగ్నౌ.

15. మత్, వత్, వస్, యస్, అనునవి యంతమందుఁ గలశబ్దములకు సంబోధనలో అస్ వచ్చుచు. ఉ. భానుమాన్ - భానుమన్, హరివాన్ - హరివన్, చక్రువాన్ - చక్రువన్, కనీయాన్ - కనీయన్ - లౌకికభాషలో "భానుమన్" అగును.

16. సంబోధనప్రథమ, ప్రథమ, ద్వితీయ, యీవిభక్తులయందు ద్వివచనమునకు ఔకంటె నెక్కువగా ఆకారము వచ్చును. ఉ. అశ్వినా (అశ్వినౌ) ద్వారా (ద్వారౌ) నదియా (నద్యౌ)

17. యుష్మచ్ఛబ్దమున కీభాషలోఁ గొన్నివిశేషరూపము లున్నవి.

ప్ర.	యువమ్	ద్వివచనమందు.
ద్వి.	యువామ్	
తృ.	యువభ్యామ్	
పం.	యువత్	
స.	యువోన్	

తృతీయైకవచనము - త్వా
చతుర్థ్యేకవచనము - తుభ్య
సప్తమ్యేకవచనము - త్వే
యుష్మచ్ఛబ్దమునకు స్త్రీలింగమందు
ప్రథమాబహువచనము - యుష్మాన్
షష్ఠీబహువచనము - యుష్మాక
సప్తమీబహువచనము - యుష్మే

అస్మచ్ఛబ్దరూపములు.

వాక్ - ప్రథమాద్వివచనము.

ఆవద్ - పంచమీద్వివచనము.

అస్మే - చతుర్థీబహువచనము.

అస్మాక - షష్ఠీబహువచనము.

1-173-10 విష్పర్ధసోనరాం నశేంస్మె రస్మాకాస దింద్రో వజ్రహస్తః

అస్మే - సప్తమీబహువచనము.

సస్మిన్ - తచ్ఛబ్దమునకు "తస్మిన్" వంటి మఱియొకరూపము.

త్య = త + య - దీనికి ఋగ్వేదమందు బహుళముగాఁ బ్రయోగములు గానవచ్చుచున్నవి. తరువాత సంహితలలో నీరూపము కానరాదు.

అయా - అనయా యొక్క రూపాంతరము.

ఏన - అది - వాఁడు - ఆమె అని యర్థమిచ్చు నొకసర్వనామము. ఏక, ఏవ, దీనితో సంబంధించిన పదములు. ఈశబ్ద మవెస్థలోఁ గానవచ్చుచున్నది. "అవోః" అనునది దీనిషష్ఠీద్వివచనము.

అమ - దీనినుండి అమా - అమాత్ (near) అనుక్రియావిశేషణములు పుట్టినవి. ఇది అవెస్థలో నున్నది.

"అమోహా మస్మి"

తతి - తచ్ఛబ్దమునుండియు, యతి - యచ్ఛబ్దమునుండియు, చతుర్వయ - చతుశ్శబ్దమునుండియుఁ బుట్టినవి.

సమాసము.

14. వ్యస్తపదములను గలిసి యొకసమాసముగా నేర్పడుశక్తి వేదభాషకు ఇండూయూరపియన్భాషలవలనఁ గలిగినది. ఇట్లు రెండుమూఁడుపదములు కలిసి యొకపదముగా నేర్పడినదానికే స్వరము, విభక్తిప్రత్యయములు వచ్చును. తఱచుగా సమాసములను వాడుకచేయుటలో వేదభాష, హోమర్ కవీశ్వరుని గ్రీకుభాషను బోలియున్నది. ఋగ్వేదమందు, అవెస్థయందు మూఁడింటికంటె హెచ్చుపదములు గలసమాసములు లేవు. అవియు నరుదుగా నుండును.

ఉ॥ అదబ్ధవ్రతప్రమతి (superior-minded owing to unbroken observances) పూర్వకామకృత్వన్ (fulfilling former desires) మిథోవద్యప (mutually warding off want.)

15. తఱచుగా వేదభాషాసమాసములలోఁ బదములసంధి వాక్యగతపద సంధికంటె విలక్షణముగా నుండును. రెండుపదములకు మధ్య నొకపదము వచ్చును. ఉ॥ నరావాశంసం (నరాశంసమ్) ద్యావాహాక్షమా (ద్యావాక్షమా) శునశ్చిత్ శేఫం (శునశ్శేఫం)

16. ఒకప్పుడు సమాసఘటిత మగుశబ్దమునకు విభక్తి లోపింపదు. ఉ. రాయస్పోషమ్ - విష్ణోఃక్రమః

17. తఱచుగా రెండుసమాసములకుఁ గొనపద మొక్కటియై యున్నపు డీకొస నున్నపద మొక్కమాత్రే పలుకఁబడును.

ఉ॥ మిత్రోతమేధ్యతిథిమ్. (మిత్రతిథింఉతమేధ్యతిథిమ్) 1-36=7 పత యన్మందయత్సఖమ్. (పతయత్సఖం, మందయత్సఖమ్.)

18. కొన్నిచోట్ల సమాసములో నున్నపదముతోఁ బైపద మన్వయించును.

ఉ॥ అర్వతో మాంసభిక్షాః 1-162-12.

19. ద్వంద్వసమాసమం దున్నరెండుశబ్దములు ద్వివచనాంతము లయి యుండును.

ఉ॥ ప్ర - మిత్రయో ర్వరుణయో స్తోమోన ఏతు శూష్యః॥ 7-66-1 ద్యావాచి దస్మై పృథివీ నమేతే 2-12-13.

20. హేమన్తశిశిరా, అహోరాత్రే. యీరెండు ద్వంద్వసమాసముల యందుఁ బూర్వపదలింగమే సమాసమునకంతకు వచ్చును. ఇది "పరవల్లింగం ద్వంద్వతత్పురుషయోః" అనుసూత్రమునకు విరుద్ధము.

21. పతి, పుత్ర, పృష్ఠ, పార, పద, పయః, పోష - యీశబ్దములు షష్ఠీ విభక్తికంటెఁ బరమయి యుండఁగా విసర్గకు సకారము వచ్చును.

ఉ॥ పతి - వాచస్పతిం విశ్వకర్మాణమ్.
పుత్ర - దివస్పుత్రాయ సూర్యాయ.
పృష్ఠ - దివస్పృష్ఠం ఛందమానః.
పార - తమసస్పార మస్య.
పద - పరిపీత ఇళస్పదే.
పయః - దివస్పయోధి ధిషాణాః.
పోష - రాయస్పోషం యజమానేషు.

22. బహువ్రీహిసమాసమం దంత్యపదమున కాకారము వచ్చును. ఉ- సహస్రాక్షా - వార్ధీ - ణసా (Rhinoceros.)

23. వేదభాషలో ప్ర, సమ్, ఉప, ఉత్ ఇవి ద్విరుక్తములయి పాద పూరణమందు వాడుకచేయఁబడును.

ఉ. ప్ర - ప్రప్రాయ మగ్నిః.

సమ్ - సంసమిద్యువసే.

ఉప - ఉపోపమే పరామృశ.

ఉత్ - కింనో్న దుదుహర్షసే.

24. మంత్రమం దున్న తు, ను, ఘ, మక్షు, కు, త్ర, ఉరుష్య. యీశబ్ద ములయంత్యాచ్చునకు దీర్ఘము వచ్చును.

25. ఛందస్సులో "మాతరాపితరా" అనియు, పితరామాతరా" అని యు నిపతింపఁబడిన యొకరీతి ద్వంద్వసమాసము కలదు. ఉ- ఆమాగన్తాం పితరా మాతరాచ" నమాతరాపితరా నూచిదిష్టౌ.

26. సాదృశ్యార్థమందు యుష్మదస్మచ్ఛబ్దములకు "వతుప్" ప్రత్యయము వచ్చును - ఉ. త్వావతః పురూరవసో నత్వావాం అన్యః - యజ్ఞం విప్రస్య మావతః.

27. సుప్తి జుపగ్రహ లింగనరాణాం కాలహాలచ్ స్వరకర్తృయజాంచ వ్యత్యయ మిచ్ఛతి శాస్త్రకృ దేషాం సోపిచ సిద్ధ్యతి బాహుళకేన.

సుబంతము, తిజన్తము, పరస్మైపద, ఆత్మనేపద ప్రత్యయములు, లింగము, పురుష, కాలము, హల్లులు, అచ్చులు, స్వరము, కృత్తద్ధితప్రత్యయములు, యజ్ ప్రత్యాహారఘటితప్రత్యయములు మొదలగువానియం దీవేదభాషలో వ్యత్యయములు కలుగును.

1. సుబంతము - ఉ. యుక్తామాతాసీ ద్ధురిదక్షిణాయా అతిష్ఠద్గర్భో వృజనీష్వంతః (1 - 164 - 9) ఇచట "దక్షిణస్యామ్" అనుటకు దక్షిణాయాః అని యున్నది.

2. తిజన్తము - యూపవ్రస్కా ఉతయేయూపవాహాశ్చ షాలం యే అశ్వ యూపాయ తక్షతి (1 - 162 - 6) ఇచట తక్షతి యనుచోట తక్షంతి అని యుండవలెను.

3. పదవ్యత్యయము. బ్రహ్మచారిణమిచ్ఛతే - ఇచట ఇచ్ఛతి అనుపరస్మై పదమునకు ఆత్మనేపదము ప్రయోగింపఁబడినది.

4. లింగవ్యత్యయము - మధోస్తృప్తా ఇవాసతే - ఇచట మధునః అని యుండవలెను.

5. పురుషవ్యత్యయము - అధాసవీరైర్దశభి ర్వియూయాః - ఇచట వియూయాత్ అని యుండవలెను.

6. కాలవ్యత్యయము. (Irregular use of Tense) శ్వోగ్నీన్ ఆధాస్యమానినః - ఇచట లుట్టునకు (Periphrastic Future) బదులుగా ల్రుట్ (Second Future) వాడుక చేయఁబడినది.

7. హల్వ్యత్యయము - తమసోవా అదుక్షత్ - ఇచట దకారమునకు బదులుగా ధకార ముండవలెను.

8. అచ్చులవ్యత్యయము - మిత్రం వయంచ సూరయః - ఇచట మిత్రా అని యుండవలెను.

9. కారకవ్యత్యయము - ఇందులో కృత్తద్ధితప్రత్యయవ్యత్యయ మంత ర్భూతమై యున్నది. ఉ॥ అన్నశబ్ద ముపపదముగాఁ గల అద్ ధాతువునకు లౌకికసంస్కృతములో అణ్ ప్రత్యయము వచ్చును, అన్న + అద్ + అణ్ = అన్నాదః; వేదభాషలో అచ్ ప్రత్యయము చేర్పఁబడును. అన్న + అద్ + అచ్ = అన్నాదః, ఏప్రత్యయము చేర్చినను శబ్దరూప మొక్కటియే గాని అణ్ ప్రత్యయము చేర్చినపుడు అన్న + ఆదః; అగును. అచ్ చేర్చినపుడు అన్న + అదః అగును.

10. యజ్ - ఈయజ్ - అష్టాధ్యాయి మూఁడవ యధ్యాయము - ప్రథమ పాదములో 22 సూత్రము "ధాతోరేకాచో హలాదేః క్రియాసమభిహారే యజ్" అనుసూత్రములో నున్న యఙ్లులో యకారమునకు III - 1 - 86 లిఙ్యాశిష్యఙ్" అనుసూత్రములో నున్న ఙకారమునకు ప్రత్యాహారము చేయఁగా "యఙ్" అయినది. దీనిచే నీరెండుసూత్రములకు మధ్య నున్నసూత్ర గణముచే విధింపఁబడిన ప్రత్యయముల నన్నింటిని గ్రహింపవలెను. అవి యెవ్వి యనఁగా 1 యఙ్ 2 ణిచ్ (చురాదిప్రత్యయము) 3 యక్ (కండ్వాది ప్రత్యయము) 4 ఆయ - 5 ఇయఙ్ 6 ణిఙ్ 7 స్య, తాసి, ల్రుఙ్, ల్రుట్ ప్రత్యయములు 8 సిప్ - లేట్ప్రత్యయము 9 ఆమ్ - లిట్ప్రత్యయము - 10 చ్లి - సిచ్, క్స, చఙ్, అఙ్, చిణ్ - లుఙ్ప్రత్యయములు. 11 యక్ - కర్మణిప్రత్యయము 12 శప్,

శ్ను, శ, శ్న, మ్, ఉ, శ్నా మొదలగు వికరణప్రత్యయములు, 13 అజ్ - ఆశీర్లి జ్ప్రత్యయము. ఈప్రత్యయము లన్నియు వేదభాషలో వ్యత్యయముగాఁ బ్రయోగింపఁబడును. గ్రంథవిస్తరభీతిచే నుదాహరణములు వ్రాయలేదు. లౌకికసంస్కృతమందువలెఁ దఱచుగా వేదభాషలో సార్వధాతుకార్ధధాతుక భేదము గ్రహింపఁబడదు. ఉ॥ పితరంచ దృశేయం మాతరంచ (1 - 24 - 1) ఇచట "పశ్యేయమ్" అని యుండవలెను.

23. వైదికతుమున్నంతములు.
(Vedic Infinitive.)

ఈతుమున్నంతరూపములు ప్రాచీనవిభక్తిరూపము లని పాశ్చాత్యపండితు లభిప్రాయపడుచున్నారు. వేదభాషలో నిట్టిరూపములే వాడుకచేయఁబడినవి గాని లౌకికసంస్కృతమందువలె "గంతుమ్" "భోక్తుమ్" వంటిరూపము లెచ్చటను గానరావు.

1 సే 2 సేన్ 3 అసే 4 అసేన్ 5 క్సే 6 కసేన్ 7 అధ్యై 8 అధ్యైన్ 9 కధ్యై 10 కధ్యైన్ 11 శధ్యై 12 శధ్యైన్ 13 తవై 14 తవేజ్ 15 తవేన్. ఇందు కుదాహరణములు.

1. సే - వక్షేరాయః.

2. సేన్ - తావామేషేరథానామ్.

3 - 4 - అసే - అసేన్ - అస్మెశతం శరదోజీవసేథా అస్మేవీరాన్ శశ్వత ఇంద్రశిప్రిన్ - (III - 36 - 10.)

5. క్సే - ప్రేషేభగాయ. (ప్ర + ఇషే = ప్రేషే.)

6. కసేన్ - గవామివ శ్రియసే.

7 - 8 అధ్యై - అధ్యైన్ - జఠరంపృణధ్యై.

9. కధ్యై - ఉభావా మింద్రాగ్నీ ఆహువధ్యా ఉభారాధసః సహామాదయధ్యై.

10. కధ్యై - శ్రియధ్యై.

11 - 12 - శధ్యై - శధ్యైన్ - పిబధ్యై.

13. తవై - సోమమింద్రాయపాతవై.

14. తవేజ్ - (X - 184 - 3) హిరణ్యయీ అరణీయం నిర్మన్థతో అశ్వినా తం తేగర్భఁం హవామహే దశమే మాసి సూతవే.

15. తవేన్ - (I - 46 - 7) అనోనావా మతీనాం యాతం పారాయ గంతవే.

29. వేదభాషలో ప్ర, రోహిష్యై, అవ్యథిష్యై, దృశే, విఖ్యై - మొదలగునవి కూడఁ దుమున్నంతధాతురూపములు.

1. ప్రయై - ప్రయై దేవేభ్యో మహిః (I - 142 - 6)

2. రోహిష్యై - అపామోషధీనాం రోహిష్యై - (రోహణాయ)

3. అవ్యధయిష్యై-అవ్యథనాయ.

4. దృశే - దృశే విశ్వాయ సూర్యమ్. (I - 50 - 1)

5. విఖ్యై - విఖ్యైత్వయా హరామి.

29. వేదభాషలో భావకర్త్రార్థములయందు, కృత్యప్రత్యయములకు బదులుగా తవై, కేన్, కేన్య, త్వన్, అనుప్రత్యయములు ధాతువులకుఁ జేర్పఁబడును. ఉ.

1. అన్వేతవై = అన్వేతవ్యమ్

2. పరిధాతవే = పరిధాతవ్యమ్

3. నావగాహే = నావగాహితవ్యమ్

4. శుశ్రూషేణ్యః = శుశ్రూషితవ్యః

5. కర్త్వమ్ - (1 - 10 - 2.) యత్సానోస్సాను మారుహ ద్భూర్యస్పష్ట కర్త్వం (కర్త.)

30. క్త్వాప్రత్యయమునకు "ఈనమ్" అనునది యంతాదేశముగా వచ్చును.

ఉ. ఇష్ట్వీనం, దేవాన్ (ఇష్ట్వా)

31. కొన్నిచోట్ల క్త్వాప్రత్యయసంబంధ మగు ఆకారమునను ఈకారము వచ్చును. ఉ - స్నాత్వీ - స్వీన్నస్స్నాత్వీమలాదివ - పీత్వీసోమస్యవా వృధే స్నాత్వా - పీత్వా అనువాని కీరూపములు.

ఇట్టి ప్రాచీనభాషలో ఋగ్వేదము వ్రాయఁబడినది. ఇది యంతయుఁ బదిమండలములుగాను, ఎనుబదియయి దనువాకములుగాను, 1017 సూక్తములుగాను, 10580 ఋక్కులుగాను విభజింపఁబడినది. ప్రథమదశమమండలములలోని మంత్రములు వేఱువేఱు కుటుంబములలోఁ బుట్టినఋషులచే రచింపఁబడినవి,

ద్వితీయమండలమునకు గృత్సమదుఁడు, తృతీయమండలమునకు విశ్వామిత్రుఁడు, చతుర్థమండలమునకు వామదేవుఁడు, పంచమమండలమునకు అత్రి, షష్ఠమండలమునకు భరద్వాజుఁడు, సప్తమమండలమునకు వసిష్ఠుఁడు, అష్టమమండలమునకు కణ్వఋషి - నవమమండలమునకు అంగిరసుఁడు ప్రణేతలు.

గీ. భాషపుట్టినవిధ మార్యభాషలకును, గలపరస్పరసంబంధగరిమ ప్రాచ్య
సంస్కృతంబున కిప్పటిసంస్కృతమున, కున్నభేద మవస్థతో నున్నపొత్తు
మొదలుగాఁగల విషయము ల్మాలమరసి, తేటమాటల వివరించె దీనియందు
నఖిలబుధసేవి మేడెపల్ల్యన్వవాయ, వేంకటార్యుఁడు శాస్త్రానువిద్ధసరణి.

సంపూర్ణము.

గ్రంథస్వీకారము.

(ఈ క్రిందిగ్రంథములను మాకార్యస్థానమునకుఁ దద్గ్రంథకర్తలును బ్రకటనకర్తలుం బంపించియుండిరి. వందనశతంబులతో స్వీకరించుచున్నారము.

1. కర్ణాటశబ్దానుశాసనము. భట్టకలంకదేవ విరచితము. శ్రీ॥ శ్రీ॥ మైసూరు ప్రభుత్వము విద్యాశాఖాధికారులచేఁ బ్రకటింపఁబడినది. 5 0 0
2. బాలాసహస్రనామస్తోత్రము:—బ్ర॥ వెంపటి కుటుంబయ్యశాస్త్రిగారిచే చెన్నపురి, మైలాపూరులోఁ బ్రకటింపఁబడినది - - - - - - - - - - - - 0 6 0
3. తెలుఁగు బుక్కు-కీపింగు, అందు అక్కౌంట్సు - (Telugu Book - Keeping and Accounts) మ॥శ్రీ॥ కే. యస్. యన్. మూర్తిగారిచే రచియింపఁబడినది. ఇంగ్లీషుపద్ధతి ననుసరించి, తెనుఁగులో చిఠా, ఆవర్జాలను వ్రాయుట, ఆయవ్యయములు నిలువ తేల్చుట మొదలగునవి సులభముగా నేర్చుకొనవచ్చును. షావుకారులయొద్ద నుద్యోగములు చేయఁగోరు సాధారణ విద్యావంతులకు, బడులలోఁ జదువుచున్న పెద్దతరగతి విద్యార్థులకు నిది మిగుల నుపయోగించును. (గ్రంథకర్తగారియొద్ద 2-B గణేశ్ సర్కార్ లైను కిడ్డర్‌పూర్, కలకత్తాలో దొరకును)- - - - 1 0 0
4. శృంగారశ్రీనాథము. బ్ర॥ శ్రీ॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచే వ్రాయఁబడిన శ్రీనాథమహాకవి పరిపూర్ణచరిత్రము. విశేషాంశము లిందుఁ బాఠకులకుఁ గ్రొత్తలు గలవు. (మణిమంజరీ మేనేజరు, తిరువలిక్కేణి, అని వ్రాసిన దొరకును) - - - - - - - - - - - 2 0 0
5. భగవద్గీతావచనము. బ్ర॥ శ్రీ॥ న్యాయపతి సుబ్బారావుపంతులు, బి. ఏ. బి. ఎల్., గారిచేఁ బంపఁబడినది. రాజమహేంద్రవరము, గోదావరీ హిందూసమాజమువారిచేఁ బ్రకటింపఁబడినది - - - - - - - - - - 0 10 0
6. శ్రీరామరాజనీతి. శ్రీరాములు లక్ష్మణస్వామికి బోధించిన రాజనీతి. బ్ర॥ వేంకటపార్వతీశ్వరకవులు రచించినది. కాకినాడ 0 2 0
7. గోరా. ఇది కాకినాడ యాంధ్రప్రచారిణీగ్రంథమాల 34 పుష్పము. శ్రీ రవీంద్రకవిచంద్రుని బంగాళీగ్రంథమునకు తెనుఁగునవల, ప్రథమభాగము. బ్ర॥ వేంకటపార్వతీశ్వరకవులచే రచియింపఁబడినది - - - - - - - 1 8 0

చంద్రభానుచరిత్రము

తరిగొప్పుల మల్లనకవి విరచితము.

మిక్కిలి ప్రౌఢప్రబంధము. వెల, రు. ౧-౦-౦.

కావ్యాలంకారచూడామణి.

విన్నకోట పెద్దయకవిప్రణీతము.

ఇదివఱకు కచ్చుపడి ప్రచారములో నున్నదాని తరువాతిభాగము, వ్యాకరణవిషయము. వెల, రు. ౦-౮-౦.

చంపూరామాయణము.

ఋగ్వేదికవి వేంకటాచలపతికవిప్రణీతము. వెల, రు. ౧-౦-౦.

భోజరాజకృతసంస్కృతరామాయణచంపువునకుఁ బ్రథమాంధ్రీకరణము. కా సంస్థానమునం దుద్భవిల్లినది,

శివరాత్రిమాహాత్మ్యము.

(సుకుమారచరిత్రము)

శ్రీనాథమహాకవి. వెల, రు. ౦-౧౨-౦.

కవిజనాశ్రయము

వేములవాడ భీమకవిఛందము. వెల, రు. ౦-౧౦-౦.

ప్రాకృతభాషోత్పత్తి.

శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు రచించినది. రు. ౦-

శివతత్త్వసారము.

మల్లికార్జునపండితారాధ్యులు రచించినది. వెల, రు. ౦-౧౨-౦.